18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 17 నవంబర్ 2024 | పేజీలు 17

## మార్చిలోగా అన్ని గ్రామాలకు
# తాగునీరందాలి

**వేసవిలో తాగునీటి సమస్య ఎక్కడా రానివ్వద్దు**

**ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**ఆర్.డబ్ల్యూ.ఎస్, పర్యాటక శాఖ అధికారులతో ఎమ్మెల్యే సునీత సమావేశం**

**నియోజకవర్గంలో పర్యాటకంగా చేపట్టాల్సిన అంశాల పై చర్చ**



రామగిరి మేజర్ న్యూస్ : మార్చిలోగా రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు త్రాగునీరందే విధంగా చూడాలని ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. శనివారం అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆర్.డబ్ల్యూ.ఎస్, పర్యాటక శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో తాగునీరు, పర్యాటకంగా చేపట్టాల్సిన అంశాల గురించి చర్చించారు. రాప్తాడు నియోజకవర్గమునకు తాగునీటి అవసరాలకు పీఏబీఆర్ నుండి అనంతపురం వరకు వేస్తున్న పైప్ లైన్ పనులు మధ్యలోనే ఆగిపోవడంపై ఆరా తీశారు. ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొస్తామన్నారు. దీంతో పాటు పైప్ లైన్లు దెబ్బతిన్నవి.. అలాగే ఎక్కడైనా

మిగతా 3లో

# ఏమ్మా లక్ష్మీ..!



ఏమ్మా లక్ష్మి పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగినట్లుగా నన్ను ఎవరు చూడలేదు అనుకుంటున్నావా.. నీవు ఒక వ్యక్తితో మాట్లాడిన సంభాషణ గోడ చాటునున్న మరో వ్యక్తి వినలేదనుకుంటున్నావా? అబ్బబ్బ నీ రియల్ మోసాలు రూ. కోట్లు విలువైన భూములపైనే అన్నది ఇప్పుడిప్పుడే 'మేజర్ న్యూస్' దృష్టికి విశ్వసనీయ వర్గాల ద్వారా వస్తుంది. డమ్మి సర్వే నంబర్లతో విలువైన భూములకే శఠగోపం పెట్టడంలో నీకు నీవే సాటి. మీ రియల్ మోసాలు ఒకే అయితే రైస్ పుల్లింగ్ బాగోతాలు చెప్పలేనన్ని, నష్టపోయిన బాధితులు బాహ్య ప్రపంచానికి వచ్చే సమయం ఆసన్నమైంది.

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్**

- రియల్ దందాలో ఇదో పచ్చి మోసం
- డమ్మీ సర్వే నంబర్లతో రూ. 1.75 కోట్లకు శఠగోపం...
- లబోదిబోమంటున్న బాధితులు..
- ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి లీలలు..
- ఇతగాడి అక్రమాల్లో రైస్ పుల్లింగ్.. రియల్ మోసాలు మరో కొత్త కోణాలు

### ఏమ్మా లక్ష్మి.. మచ్చుకు ఒకటి ఉదాహరణకు తీసుకుంటే...

ఈ రియల్ మోసం ఎక్కడో మారుమూల గ్రామంలో జరిగింది కాదు. అనంత నగర కేంద్రంలో అది కూడా నడిబొడ్డున నయా భూమోసం . అవగాహన లేని అమాయకులే టార్గెట్‌గా అనంతపురం ఐరన్ బ్రిడ్జి అతి సమీపంలో 1.25 ఎకరాల స్థలాన్ని దొంగ యజమానుల పేరిట, నకిలీ ఆస్తి పత్రాలు, నకిలీ వంశవృక్షం సృష్టించి, రూ 1.75 కోట్లకు 2019 సంవత్సరంలో రిజిస్టర్ చేయించారు. రిజిస్టర్ అయిన తర్వాత ఆ స్థలంలోకి వెళ్లి చూడగా అసలు రిజిస్టర్ అయిన సర్వే నంబర్ కి అక్కడ ఉన్న ఖాళీ స్థలానికి ఏ మాత్రం సంబంధం లేదనీ, రియల్ ఎస్టేట్ వ్యాపారి రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చిన సర్వే నంబర్లలో అక్కడ ఉన్న ఖాళీ స్థలానికి ఏమాత్రం సంబంధం లేదని, రియల్ ఎస్టేట్ వ్యాపారి రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చిన సర్వే నంబర్లలో

మిగతా 3లో



## కనకదాస రాష్ట్రస్థాయి జయంత్యోత్సవాలను
# విజయవంతంగా నిర్వహించాలి

**ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

అనంతపురము మేజర్ న్యూస్ : ఈనెల 18వ తేదీన సోమవారం నిర్వహించే శ్రీ కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఈనెల 18వ తేదీన నిర్వహించే శ్రీ కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవం సందర్భంగా అనంతపురం నగరంలోని గుత్తి రోడ్ లో ఉన్న కనకదాస విగ్రహం వద్ద మరియు కె.టి.ఆర్ కన్వెన్షన్ హాల్లో కార్యక్రమం సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవం నిర్వహణ కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. సంబంధిత అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. గుత్తి రోడ్ లో ఉన్న కనకదాస విగ్రహం వద్ద అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, పరిసర ప్రాంతాలను

మిగతా 2లో

## సైబర్ మోసాలు, రోడ్డు సేఫ్టీ,
# మత్తు పదార్థాల అనర్థాలపై ప్రజల్లో అవగాహన తీసుకురండి

**పాల్తూరు పోలీసుస్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**కర్నాటకకు ఆనుకుని ఉన్న సరిహద్దు గ్రామాలపై ప్రత్యేక నిఘా వేయాలని సూచనలు**



**బాల్య వివాహాలు, సాంఘిక దురాచారాల నియంత్రణకు చర్యలు తీసుకోండి**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : సైబర్ మోసాలు, రోడ్డు సేఫ్టీ, మత్తు పదార్థాల అనర్థాలపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. పాల్తూరు పోలీసు స్టేషన్ ను శనివారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్, పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ మరియు రికార్డుల నిర్వహణపై పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్, లాకప్ గదులను పరిశీలించి పోలీసుస్టేషన్లకు

మిగతా 02

## నా వెనుక జే'సీ'సీ..
# లేడీ డాన్ లక్ష్మమ్మ..!

- అండగా సిడిపిఓ, వత్తాసు పలుకుతున్న ఓ యూనియన్ సెక్టార్ లీడర్
- అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ప్రైవేట్ విద్యా సంస్థలో అవతారాలు
- నిజాయితీగా విచారణకు వచ్చిన సూపర్వైజర్‌కు ముప్పు తిప్పలు




దేశంలో ఎందరో నిరుద్యోగులు ఉపాధి లేక అర్ధాకలితో అలమటిస్తున్నారు. చిన్నపాటి ఉద్యోగం దొరికినా చాలు మహాప్రభు ఈ జీవితాన్ని వెళ్లగడదాం అనుకునే ఈ రోజుల్లో ఉన్న ఉద్యోగంలో సంపాదన సరిపోదని, ఓ ప్రైవేట్ విద్యాసంస్థలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా అవతారం ఎత్తింది లక్ష్మమ్మ. అది కూడా ప్రభుత్వ కొలువులో ఆమె ఉద్యోగం అంగన్వాడీ టీచర్. గత ఆరు సంవత్సరాలుగా ఆమె ఉద్యోగానికి వెళ్లకున్నా, అభం శుభం తెలియని చిన్నారులకు ఓనమాలు నేర్పే వారు కరువైనా జీతం మాత్రం నెల నెలా ఠంఛనుగా ఇచ్చేస్తుందట ఐసీడీఎస్‌లో పనిచేసే ఓ సిడిపిఓ.

**అనంతపురం, మేజర్ న్యూస్:**

ఎందుకు ఆమె ఇలాంటి పని చేస్తున్నదనీ 'మేజర్ న్యూస్' కాసింత లోతుగా విచారణ చేయగా ఓ బలమైన యూనియన్‌కు చెందిన సెక్టార్ లీడర్ ఆ లక్ష్మమ్మకు అన్ని విధాల అండదండగా ఉందని తెలిసింది. ఈ సెక్టార్ లీడర్ గురించి చెప్పుకుంటూ పోతే చాలా ఉంది.. ఈమె అక్రమ కాసుల దాహం వసూళ్ల పర్వం అంతా ఇంతా కాదు. కొన్ని సంవత్సరాల కిందటే ఓ అంగన్వాడి టీచర్‌కు ఆరోగ్యం సరిగా లేదని పసిగట్టి, ఆ...రోగం బయటపెడితే ఉద్యోగం పోతుంది అంటూనే ఆమె నుండి అప్పట్లోనే రూ.లక్షలు గుంజిందట. ఇలా ఈమె బాధితులు ఒకరిద్దరు కాదు పదుల సంఖ్యలోనే 'మేజర్ న్యూస్' కు తెలిసి ఉన్నారని తెలిసింది. ఆ ఇద్దరితోపాటు కొన్నేళ్లుగా విధులకు పోకున్నా ఆ అంగన్వాడీ టీచర్ పై ఏ ఉన్నత అధికారైన మెమో కాదు కదా.. కనీసం ఈగ కూడా వాలనివ్వకుండా జాయింట్ కలెక్టర్ వద్ద పనిచేసే ఆమె భర్త సిసి అన్నీ చూసుకుంటాడని తెలిసింది. ఇప్పటికే మీకు ఈ కథలోని సారాంశం అర్థమై ఉంటుంది...

మిగతా 03



## పేదింటి బిడ్డ.. నెట్ బాల్ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో దిట్ట

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** పేదింటి బిడ్డ నెట్ బాల్ జాతీయస్థాయి క్రీడా పోటీలకు సోమలాపురం విద్యార్థి అంజి ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో ఆ పేదింటి విద్యార్థి,మాటల్లో మరికొన్ని విషయాలు సూర్యతో పంచుకున్నారు. రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు విశాఖపట్నం జిల్లా గాజువాక మండలం కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రాష్ట్రస్థాయి నెట్ బాల్ అండర్ 14 పోటీలు నవంబర్ 9 వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా డి. హీరేహాళ్ మండలం సోమలాపురం ఉన్నత పాఠశాల విద్యార్థి ఎం. అంజి 9వ తరగతి విద్యార్థి నెట్ బాల్ లో రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు విశేష ప్రతిభ కనబరిచి ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శ్రీదేవి, ప్రోగ్రాం డైరెక్టర్ రామాంజనేయులు, పీ ఈ టీ బాధనహల్ అశోక్, స్థానిక ఎంపిటిసి సభ్యుడు మొండి మల్లికార్జున, గ్రామ కమిటీ అధ్యక్షుడు కురుబ శంకర్, నాయకులు భీమ్లింగ తదితరులు పాల్గొని విద్యార్థి అంజికి అభినందనలు, ఘనంగా సన్మానించారు.

## వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం.. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. శింగనమల ఎమ్మెల్యే శ్రావణి శ్రీ నియోజకవర్గంలోని ఆరు మండలాల తహసీల్దార్లు, వ్యవసాయ అధికారులతో ఫోన్ ద్వారా సమీక్షించారు. పలు గ్రామాల్లో రైతులు పండిస్తున్న పంట చేతికొచ్చే సమయంలో వర్షం వచ్చి పంట నష్టం జరిగిందని,ధాన్యం తడిసిపోయిందని తెలిపారు. పంట వంగడాలు వంగి పోయినాయని, వర్షాలకు పంట నష్టం జరిగిన ప్రతి రైతు పేరు నమోదు చేసి, జరిగిన పంట నష్టం అంచనా వేసి నివేదికలు పంపవలసినదిగా అధికారులను ఆమె ఆదేశించారు. పంట నష్టం జరిగినా రైతులను అన్ని విధాలా కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే శ్రావణి శ్రీ తెలిపారు.

## రాష్ట్రస్థాయి కనకదాస జయంత్యోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

పరిశుభ్రంగా ఉంచాలని, శానిటేషన్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కె.టి.ఆర్ కన్వెన్షన్ హాల్లో కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథుల కోసం ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. స్టేజి వద్ద ఏర్పాట్లు జాగ్రత్తగా చేయాలని, షామియానా వెంటనే పూర్తి చేయాలని, వెన్యూ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం, ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విద్యుత్ సరఫరా నిరంతరం చేయాలని ఆదేశించారు. ముందుగానే ఏర్పాట్ల పూర్తికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, నగరపాలక సంస్థ కమిషనర్ నాగరాజు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, ఐ.అండ్.పీఆర్. డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, డిటీడబ్ల్యూఓ రామాంజనేయులు, తహసీల్దార్ హరికుమార్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల అనర్థాలపై ప్రజల్లో అవగాహన తీసుకురండి

▸▸ మొదటి పేజీ తరువాయి

వచ్చే పిటీషనర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే ప్రతీ రికార్డు పక్కాగా ఉండేలా చూసుకోవాలన్నారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లోని పరిస్థితులను సి.ఐ ను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సరిహద్దు గ్రామాల్లో ప్రత్యేక నిఘా వేయాలన్నారు. ఇసుక... మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, నాటు సారా తయారీ , అమ్మకం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. బాల్య వివాహాలు, సాంఘిక దురాచారాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. జిల్లా ఎస్పీ గారితో పాటు గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, ఉరవకొండ రూరల్ సి.ఐ చిన్న గౌస్, పాల్తూరు ఎస్సై మురారిలు ఉన్నారు.

## కౌలు రైతుల అవగాహన సమావేశం నిర్వహించిన వ్యవసాయ అధికారులు

**గార్లదిన్నె, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక రైతు భరోసా కేంద్రం నందు కౌలు రైతుల అవగాహన సమావేశం నిర్వహించారు. వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మరియు వ్యవసాయ సహాయ సంచాలకులు రవిమరియు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ మరియు ఎల్డిఎం నరసిమ్ రావు మరియుకెనరా బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతు కౌలు రైతులకు కౌలుకు తీసుకొని చేస్తున్న ప్రతి కౌలు రైతు కార్డు తీసుకుంటే అతనికి బ్యాంక్ నుండి ఋణాలు ఇస్తారు, అలాగే ఋణం తీసుకొని పంట కాలం అయిన తర్వాత బ్యాంకు చెల్లించాలి.ఇలా సరియైన సమయం లో ఋణం అప్పు చెల్లించిన యెడల మళ్ళీ మనం 11 నెలలు అయిన తర్వాత కౌలు కార్డు రెన్యువల్ చేసుకుంటే తర్వాత పెట్టే పంటను బట్టి బ్యాంక్ లో ఋణాలు ఇస్తారు అని తెలియజేసారు. అలాగే రైతులు పెట్టిన ప్రతి పంట కు రైతు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి. అలాగే కౌలు రైతులకు ప్రభుత్వం నుండి ఇన్పుట్ సబ్సిడీ మరియు ఇన్సూరెన్స్ లు కూడ అందుతాయని తెలియజేసారు.



నరసిమ్ రావు మాట్లాడుతు ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన గురించి వార్షిక ప్రీమియం కేవలం 436/- రూపాయలకే 2 లక్షల రూపాయల జీవిత భీమా లభిస్తుంది, మొత్తం పొదుపు 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల బ్యాంక్ ఖాతాదారులకు మరియు మీ భీమా సొమ్ము మీ తర్వాత,మీ కుటుంబ సభ్యులకు లభిస్తాయని తెలియ జేశారు.వ్యవసాయ సహాయ సంచాలకులు రవి కౌలు రైతుల బ్యాంక్ ఋణాలు గురించి తెలియజేశారు. అనంతరం ఏవో సోమశేఖర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఇప్పటి వరకు సాగు చేసిన పంటల గురించి అడిగి తెలుసుకున్నారు మరియు రబీ సీజన్లో పండించే పంటలైన పప్పు శనగ, వరి, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, టొమాటో పంటలకు రైతులే ఇన్సూరెన్స్ భీమా కట్టవలెను అనీ ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి రత్నకుమార్, మరియు హెచ్ ఈ ఓ రామాంజినేయులు, ఏఈఓ స్రవంతి మరియు వీహెచ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## దొడగట్టలో రెండు గేదెలు మృతి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని దొడగట్ట గ్రామంలో శుక్రవారం రాత్రి గ్రామానికి చెందిన ఓ వివాహ వేడుకకు ఊరేగింపు నిర్వహిస్తుండగా టపాసులు పేల్చడంతో అదే గ్రామానికి చెందిన కుమారస్వామి అనే వ్యక్తికి చెందిన రెండు గేదెలు ఉరి వేసుకుని చనిపోవడం జరిగింది. దాదాపుగా లక్ష మేర నష్టం వాటిలినట్లు బాధితుడు వాపోయాడు. సంబంధిత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

## కొనసాగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు శాఖా గ్రంథాలయము నందు కూడా గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించడమైనది. గ్రంథాలయ దినోత్సవము పరస్కరించుకొని శనివారం ఎస్ఆర్ రంగనాథన్, గాడిచెర్ల హరిసర్వోత్తమ రావు, అయ్యంకి వెంకటరమణయ్య, వారి చిత్ర పఠములకు పూలమాల వేసి నివాళులు అర్పించడమైనది. ఈ కార్యక్రమంనకు అతిథిగా రైల్వే జూనియర్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ నాగభూషణం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజం లో గ్రంథాలయలు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయని వాటిని కాపాడుకోవలసిన భాద్యత మీ పైనే ఉన్నదని తెలిపారు. గ్రంథాల యాధికారి పి. కమ్మన్న మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధి కి కృషి చేసినటువంటి గ్రంథాలయ పితామహులు గ్రంథాలయ ఉద్యమ కారులు యొక్క త్యాగానిరతిని ఉద్యమ పోరాటములను నెమరు వేసుకుంటూ ప్రస్తుతం గ్రంథలయాలను ప్రజలే వారికి తగ్గట్టుగా మలచుకొని కాపాడు కోవాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం నందు సర్ధార్ వల్లభాయ్ పటేల్ విద్యర్టీని, విద్యర్థులు, ఎస్కెపి డిగ్రీ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సహా గ్రంథాలయాధికారిని హేమలత రికార్డు అసిస్టెంట్ రాము, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్న గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల తర్వాత మొదటిసారి



గుంతకల్లులో ఇంత వైభవంగా పత్రిక దినోత్సవం జరుపుకుంటున్న విలేకరులకు జాతీయ పత్రికా దినోత్సవ శుభాకాంక్షలు అని తెలిపారు. ఎంతపెద్ద నాయకుడైనా పత్రిక చదవడంతో రోజు మొదలవుతుంది. నారా చంద్రబాబు నాయుడు గెలిచిన తర్వాత మొదటిసారి పత్రిక సమావేశంలో గత ఐదు సంవత్సరాలలో ఒక్కసారి కూడా సీఎం పదవిలో ఉన్న వ్యక్తి విలేకరులతో సమావేశం కాలేదన్నా విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రభుత్వం మంచి చెడులను ఎత్తిచూపుతూ మార్గ నిర్దేశం చేసే విధంగా జర్నలిజం ఉండాలని, కచ్చితంగా తెలుగుదేశం పార్టీ విలువలు, విశ్వసనీయత పాటించే పార్టీ. మంచి చెడులను వేలు చూపడం మీ హక్కు దాన్ని ఎవరు మార్చలేరు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు మీకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, లాయర్ కృష్ణా రెడ్డి, పత్రికా విలేకరులు, కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయం

### గ్రంథాలయ అధికారి వై. ప్రతాప్ రెడ్డి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయమని, గ్రంథాలయ ఉద్యమ కారులైన ఎస్.ఆర్ రంగనాథన్, అయ్యంకి వెంకట రమణయ్య, గాడి చర్ల హరి సర్వోత్తమరావు మొదలగువారి కృషితోనే ప్రస్తుతం అన్నిచోట్ల గ్రంథాలయాలు అందుబాటులో ఉన్నాయని గ్రంథాలయాధికారి వై. ప్రతాపరెడ్డి తెలిపారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మూడో రోజు శనివారం శాఖ గ్రంథాలయం ఉరవకొండలో గ్రంథాలయాధికారి వై. ప్రతాపరెడ్డి గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులతో కలిసి గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులకు నివాళులర్పించారు. గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, వారి సేవలను స్మరించుకున్నారు. గ్రంథాలయ ఉద్యమానికి వారు చేసిన సేవలను కొనియాడారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం మనందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకొని తద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకొని, అభివృద్ధి బాటలో నడవాలని కోరారు. నవంబర్ 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు, వారోత్సవాలకు విద్యార్థులు, పాఠకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రబీ వేరుశనగ విత్తనం కోసం నమోదు చేసుకోండి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బోరు బావుల కింద వేరుశనగ పండించే రైతులు సబ్సిడీ పై వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రాల నందు పేరు నమోదు చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి పృథ్వీ సాగర్ తెలిపారు. బెలుగుప్ప మండలానికి బోర్ బావుల కింద వేరుశనగ వేసుకునే రైతుల కోసం 300 క్వింటాళ్లు కేటాయించడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 40 శాతం సబ్సిడీపై వేరుశనగ విత్తనాన్ని పంపిణీ చేస్తుందన్నారు. ఒక క్వింటా పూర్తి ధర రూ.9600 కాగా 40% రాయితీ రూ. 3840 పోను, రైతు వాటాగా రూ.5,760 చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేరుశనగ విత్తనాలు కావాల్సిన రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకము, ఆధార్ కార్డు మరియు బోరుబావి యొక్క కరెంట్ కనెక్షన్ రసీదును తీసుకొని విత్తనాలను పొందవచ్చుని తెలపడం అయినది.

## మున్సిపల్ మహిళా కార్మికులకు ప్రత్యేక సెలవులు 20 రోజులు ఇవ్వాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న కార్మికులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్త్రీల ఆరోగ్య అవసరాలను గుర్తించి సంవత్సరానికి 15 రోజుల నుంచి 20 రోజుల వరకు సెలవులను పెంచుతూ ఇచ్చిన జీవోని అమలు చేయాలని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కు అడిషనల్ కమిషనర్ కు, ఎంహెచ్ఓ కు జీవో 39 ప్రతిని అందజేశారు. ఈ జీఓ ప్రకారమే స్త్రీలకు సెలవులో వెంటనే అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. అధికారులు స్పందిస్తూ వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం అజయ్ బాబు, ఉపాధ్యక్షులు కేఆర్ సురేష్ బాబు ,ట్రెజరర్, ఎం ఓబులేసు ,వెంకట నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకీ సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి సాకే రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి మూల విరాట్ కు విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతా భిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసిం హ స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. సతీ సమేత నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి, తదుపరి భాజ భజంత్రీల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూర్తులను పల్లకిలో ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. నరసింహ స్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, తదనంతరం ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమంటపములో కొలువుదిర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్న ప్రసాద వితరణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండు రావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తజనం పాల్గొన్నారు.

## మార్చిలోగా అన్ని గ్రామాలకు తాగునీరందాలి

మొదటి పేజీ తరువాయి

కొత్త లైన్లు వేయాల్సిన వాటిని గుర్తించి పనులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో అన్ని చోట్ల కొళాయి కనెక్షన్లు ఇవ్వాలని, ఓవర్ హెడ్ ట్యాంక్స్ లో నీరు ఉండాలన్నారు. వీటితో పాటు కొత్తగా చేపట్టబోయే కొన్ని కార్యక్రమాల గురించి వివరించారు. ఇప్పటికే వీటికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళినట్టు చెప్పారు. బుక్కరాయసముద్రం సీపీడబ్ల్యూఎస్ పథకం పునరుద్ధరణ పనుల గురించి ప్రధానంగా చర్చించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కట్ట మరమ్మతులు అలాగే కెనాల్ నుండి ట్యాంక్ వరకు ఉన్న 2 పైప్ లైన్లు వంటి పనులపై ఆరా తీశారు. రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలలోని అన్ని గ్రామాలకు తాగునీటి అవసరాలకు గొల్లపల్లి రిజర్వాయర్ నుండి సీపీడబ్ల్యూఎస్ పథకం నిర్మాణానికి 180.00 కోట్లు అవసరం ఉంటుందని అంచనా వేసినట్టు వివరించారు. జాతీయ రహదారి పక్కన పైప్ లైన్ నిర్మాణాలకు, అలాగే పంపనూరు అటవీ ప్రాంతంలో పైప్ లైన్ నిర్మాణాలకు కావాల్సిన అనుమతుల అంశాల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అనుమతులు తీసుకొస్తామన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన పనులను మళ్లీ ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటా మన్నారు. వచ్చే వేసవికి తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

**పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది**

రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గంలో పర్యాటక అభివృద్ధి చేయాల్సిన అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. ఇప్పటికే రూ.2.50 కోట్లతో రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలోని తిరుమల దేవర స్వామి ఆలయంలో పర్యాటక సౌకర్యాల అభివృద్ధి, దుర్గాదేవి ఆలయానికి మెట్లు ఏర్పాటు, నసనకోట రూ.50 లక్షలతో శివాలయం ఆలయ అభివృద్ధి చేశామని, ఆత్మకూరు జాతీయ రహదారి సమీపంలో టూరిజం వే సైడ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నసనకోట ముత్యాలమ్మ గుడి దగ్గర పిల్లలు ఆడుకోవడానికి ప్లే ఏరియా, టూరిజం రెస్టారెంట్, మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం కోన శివాలయం వద్ద పిల్లలు ఆడుకోవడానికి ప్లే ఏరియా, టూరిజం రెస్టారెంట్, మరుగుదొడ్లు నిర్మాణం కూడా ఏర్పాటు చేయాలన్నారు. పేరూరు డ్యామ్ వద్ద బోటింగ్ అభివృద్ధి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

## నా వెనుక జే"సీ"సీ... లేడీ డాన్ లక్ష్మమ్మ!!

మొదటి పేజీ తరువాయి

ఈ అంగన్వాడి టీచర్ అమ్మకు సంబంధించిన మరిన్ని వివరాలను పరిశీలిస్తే...

**అమ్మో! ఈమె నిజంగానే లేడీ డాన్ లక్ష్మమ్మ అని చెప్పక తప్పదట.**

అనంతపురం అర్బన్ పరిధిలోని అది కూడా జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఐసిడిఎస్ కార్యాలయం వెనక వైపే బుడ్డప్ప నగర్‌లో ఓ అంగన్వాడి పాఠశాల ఉంది. ఇందులో ఒక అంగన్వాడీ టీచర్ పనిచేస్తుందట అన్న మాటే తప్ప ఆమె విధులు నిర్వహించిన దాఖలాలు లేవని, ఏకంగా ఆరేళ్లకు పైగా అంగన్వాడి పాఠశాలకు పోవడం మానేసి అనంతపురంలోని పీవీకేకే కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నదని తెలిసింది. ఇదే విషయాన్ని ఆ విద్యాసంస్థల యాజమాన్యం కూడా ధృవీకరిస్తోంది. ఇదే కాదు సుమీ ఈమెపై వచ్చిన ఆరోపణలు, పలు ఫిర్యాదులు కారణంగా ఐసీడీఎస్‌లోని ఓ సూపర్ వైజర్ నిజాయితీగా పర్యవేక్షణకు వెళ్తే అక్కడ ఈమె లేదు. ఏమని ప్రశ్నించినందుకు డొంకతిరుగుడు సమాధానం చెప్పడమే కాకుండా నేను ఫలానా... ఆ జాయింట్ కలెక్టర్ సిసి ఎవరనుకుంటున్నావ్ నా భర్తే నా మీదే విచారణ చేస్తావా?, నీవెలా పని చేస్తావో చూస్తా.. అంటూ ఆమెకు అందగా వత్తాసు పలుకుతున్న సిడిపిఓ ను, ఆ యూనియన్ సెక్టార్ లీడర్‌ను ఆ నిజాయితీ అధికారి పై ఉసిగొలిపి ముప్పు తిప్పలు కూడా పెట్టిందని తెలిసింది. నిజాయితీకి నిలువుటద్దంగా పేరున్న జిల్లా కలెక్టర్ ఇలాంటి వారిపై ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి వుంది. మరో కథనంలో ఈ లేడీ డాన్ లక్ష్మమ్మకు సంబంధించిన మరిన్ని వివరాలు 'మేజర్ న్యూస్' వివరించే ప్రయత్నం చేస్తుంది.

## వైభవంగా గౌరమ్మ దేవి ఉత్సవాలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల వ్యాప్తంగా గౌరమ్మ దేవి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని మాల్యాం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని ప్రధానంగా సిద్ధప్ప దేవాలయం దగ్గర వెలిసిన శ్రీ గౌరమ్మదేవి కి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి మ్రొక్కులు తీర్చుకున్నారు. శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కలిశాల పట్టుకొని ప్రత్యేకంగా చెక్కెర హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిలోనూ పిల్లలు పెద్దలు సంప్రదాయ దుస్తులు ధరించి దేవాలయాలకు వెళ్లి పూజ నిర్వహించారు.

## రసాభాసగా సర్వసభ్య సమావేశం

### అధికారుల నిర్లక్ష్యాన్ని నిలదీసిన సభ్యులు



కూడేరు, మేజర్ న్యూస్ : సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యంపై మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. కూడేరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సభ్యులు సమస్యలను ఏకరువు పెట్టారు. రెండు, మూడు పర్యాయాలు సమావేశం దృష్టికి తీసుకొచ్చిన సమస్య కూడా పరిష్కారానికి నోచుకోవడం లేదని సభ్యులు అన్నారు. ఎందుకు సమావేశాలు పెట్టడమంటూ బీ ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని నిలదీశారు. అదేవిధంగా ముఖ్యఅధికారులు హాజరు కాకుండా కిందిస్థాయి సిబ్బందిని పంపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు ఎజెండా లేకుండా సమావేశం ఏంటని నారాయణ పురం సర్పంచ్ ప్రశ్నించారు. ఎంపీడీవో కుళ్లాయిస్వామి స్పందించి ప్రస్తుత అభివృద్ధి పనులపై, జరగాల్సిన పనులపై సర్పంచ్‌ల సమస్యలను పరిగణలోకి తీసుకుని పరిష్కరించడం లక్ష్యమని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీలు దేవా, సుబ్బమ్మ, జడ్పీటీసీ అశ్విని మరియు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

### క్రైవేపు గ్రామ దేవత మారెమ్మ దేవాలయం అభివృద్ధి కోసం రూ.25వేలు విరాళం అందించిన మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి



శెట్టూరు, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం క్రైవేపు గ్రామంలో గ్రామ దేవత శ్రీ మారెమ్మ దేవి విగ్రహ, ధ్వజ, శిఖర కలశ ప్రతిష్టకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి రూ.25000లను దేవాలయం అభివృద్ధి కొరకు విరాళం అందించారు. గ్రామ పెద్దలు మా ఊరి దేవాలయం అభివృద్ధి కొరకు విరాళం అందించినందుకు మీకు మీ కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి మారెమ్మ దేవి విగ్రహ, ధ్వజ, శిఖర కలశ ప్రతిష్టకు ఉన్నం దంపతులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ సర్పంచ్ మరిది గొర్ల గంగాధర, గాజుల మనోహర్, తలారి తిమ్మరాజు, కురుబ హనుమంతరాయుడు, పాముల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తికి విద్యుత్ షాక్

### నగర పరిధిలోని రాజీవ్ కాలనీలో ఘటన



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర పరిధిలోని రాజీవ్ కాలనీ పంచాయతీలో విద్యుత్ షాక్ తగిలి కాలనీకి చెందిన నాగభూషణం అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. శనివారం ఉదయం తన ఇంటి వద్ద నీరు వస్తుండగా నీరు పట్టే సమయం లో విద్యుత్ మోటార్ కు ఉన్న పైప్ ఊడిపోయింది. దీంతో తిరిగి విద్యుత్ మోటారు కు పైపును బిగిస్తున్న నేపథ్యంలో అందులోకి విద్యుత్ ప్రసరించి విద్యుత్ షాక్ కు గురయ్యాడు. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు అతనిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అతని పరిశీలించిన వైద్యులు రామాంజనేయులు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గుర్తు తెలియని వృద్ధుడు మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణ లో గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గత కొద్ది రోజులుగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలోని సందర్శకుల వసతి గృహంలో ఉంటూ జీవనం సాగిస్తుండేవాడని తెలిపారు. అపస్మారక స్థితిలో పని ఉండటాన్ని గమనించిన స్థానికులు విషయాన్ని వైద్యులకు తెలియజేశారు. దీంతో పరిశీలించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీ గదిలో భద్రపరిచినట్లు వెల్లడించారు. వారి కుటుంబ సభ్యులు సంబంధికులు తగిన ఆధారాలతో వస్తే మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందని తెలిపారు. సంఘటనకు సంబంధించి టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి స్వగృహానికి విచ్చేసిన మందకృష్ణ మాదిగ



అనంతపురం మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి ఇంటిలో ఏర్పాటు చేసిన విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలు గురించి ప్రభాకర్ చౌదరి మందకృష్ణ మాదిగ చర్చించారు. ఈ విందులో టిడిపి సీనియర్ దళిత నాయకులు బంగి నాగ తదితరులు పాల్గొన్నారు.

## ఏమ్మా లక్ష్మి..!!

మొదటి పేజీ తరువాయి



అప్పటికే బిల్డింగులు వెలిసి ఉన్నాయని, ఇదే విషయం రెవెన్యూ సర్వేయర్ స్పష్టం చేయడంతో మోసపోయా మని ఆలస్యంగా తెలుసుకున్న బాధితులు రియల్ ఎస్టేట్ వ్యాపారిని నిలదీసే ప్రయత్నం చేశారు. అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారి లక్ష్మి అనబడే వ్యక్తి అప్పటి నుండి బాధితులను మభ్యపెడుతూ తిప్పుతుండడం జరుగుతోందని తెలిసింది. ఇందులో రియల్ ఎస్టేట్ వ్యాపారి లక్ష్మి వెనుక అసలు సూత్రధారులు పాత్రధారులు వేరే ఉన్నారని, లక్ష్మి వ్యవహారాలను గార్లదిన్నెలోని చీని తోటను అడ్డాగా చేసుకొని రైస్ పుల్లింగ్ దందాలకు తెర తీశారని తెలిసింది. అసలు ఎవరీ లక్ష్మి, ఆయన వెనుకున్న సూత్రధారులు పాత్రధారులు ఎవరు, అసలు ప్రస్తుతం వీరు కాజేస్తున్న అనంత నగర నడిబొడ్డున ఉన్న ఆ స్థలం ఏది..? అసలు వారంతా ఎవరు వారి వెనుకున్న నేతలు ఎవరు అన్నది మరొకథనంలో 'మేజర్ న్యూస్' వివరించే ప్రయత్నం చేస్తుంది.

## స్కిల్ డిజైర్ టెక్నాలజీస్‌తో
# జేఎన్టీయూఏ ఎంఓయు




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** స్కిల్ డిజైర్ టెక్నాలజీస్ ప్రవేట్ లిమిటెడ్ మాదాపూర్ తెలంగాణ తో ఎంఓయు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నామని జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు తెలిపారు. ఈ సందర్బంగా ఉపకులపతి మాట్లాడుతూ.. స్కిల్ డిజైర్ టెక్నాలజీస్ వారు ఇంతకుముందే ఏపీ ఎస్‌సిహెచ్ ఈ, ఐఐటి మద్రాసు వారితో అవగాహన ఒప్పందం కుద్రుర్చుకున్నట్లు తెలిపారు. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులు ఇంటెన్ షిప్ లు ఆఫర్ చేస్తున్నారు. ఈ అవగాహన ఒప్పందంలో జేఎన్టీయూఏ కళాశాల, అనుబంధ కళాశాలల నైపున్యాబివృద్ధి కార్యక్రమాలను ప్రవేశ పెట్టడమే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. విద్యార్థుల సృజనాత్మకతనువారి నైపుణ్యాన్ని అబివృద్ధి చేయుటకు ఈ ఎంఓయు ఉపయోగ పడుతుందని, ఈ ఒప్పందం ద్వారా ఎటువంటి రుసుము లేకుండా విద్యార్థులకు, అధ్యాపకులకు పని గంటల తరువాత వర్క్ షాపులు గాని, ప్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రాములు గానీ ఇంటెన్ షిప్ లు గాని, గెస్ట్ లెక్చుర్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అధ్యాపకులకు ఉపయోగకరంగా ఉండేటట్లు రూపకల్పన చేస్తామని తెలిపారు. ఉపకులపతి మాట్లాడుతూ.. ఈ స్కిల్ డిజైర్ టెక్నాలజీ వారు రూపొందించిన నైపుణ్యాలు డిపార్ట్ మెంట్ కేంద్రంగా ప్రతి ఇంజినీరింగ్ బ్రాంచ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు ఉపయోగపడేటట్లు ప్రోగ్రాములు రూపకల్పన చేశారన్నారు. ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థులు అధ్యాపకులు ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపకులపతి ఓఎస్‌డి ఆచార్య ఎన్. దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, డిఏపి ఆచార్య ఎస్.వి. సత్యనారయణ, స్కిల్ డిజైర్ టెక్నాలజీస్ డైరెక్టర్ శ్రీకాంత్ ముప్పాల, ఆచార్య పి. సుజాత, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి, ఆచార్య కిరణ్మయి, ఆచార్య సురేష్ బాబు, ఆచార్య జి.వి. సుబ్బా రెడ్డి, ఆచార్య శివ కుమార్, పులివెందుల కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య విష్ణు వర్ధన్, డాక్టర్ టి.నారాయణ రెడ్డి, ఆచార్య కే. మాధవి, డాక్టర్ బి.ఓం ప్రకాష్, డాక్టర్ జే. శ్రీనివాసులు, డాక్టర్ అరుణ మస్తాని పాల్గొన్నారు.

## పట్టణం నలువైపులా
# విగ్రహాల ఏర్పాటుకు జేసి కసరత్తు

### రూ.70 లక్షల సొంత నిధులు కేటాయింపు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** పట్టణం నలువైపులా విగ్రహాలు ఏర్పాటు కోసం మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి శనివారం పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తన సొంత నిధులతో దాదాపు 70 లక్షల రూపాయలు విలువచేసే విగ్రహాలను ఏర్పా టు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విగ్రహాలను పట్టణంలోని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర ఉన్న సర్కిల్లో దాదాపు 20 అడుగుల అతిపెద్ద శివుని విగ్రహం, అలాగే చుక్కలూరు రోడ్డు పెట్రోల్ బంక్ సర్కిల్లో గ్రానైట్ కార్మికుడి విగ్రహం, నంద్యాల రోడ్డు సజ్జలదిన్నె పాత బ్రిడ్జి సర్కిల్ నందు హిందూ, ముస్లిం, క్రైస్తవ మత సింబల్స్, కడప రోడ్ లోని ఐశ్వర్య విల్లాల్ దగ్గర ఉన్న సర్కిల్లో పచ్చదనంతో కనిపించే గార్డెన్స్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీటిని ఏర్పాటు చేయడానికి రాజమండ్రి కి చెందిన ప్రముఖ శిల్పి నరేంద్ర తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. వీటిని నిర్మాణం దశలవారీగా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## భారీగా స్టోర్ బియ్యం పట్టివేత... అర్ధరాత్రి వరకు గాలింపు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మందండల కేంద్రం రామ్ నగర్ లో బసవరాజు కుమారుడు గవిరాజు అను వ్యక్తి ఇంట్లో నిల్వ ఉంచిన 130 క్వింటాళ్ల స్టోర్ బియ్యంను విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిబ్బందితో ఆకస్మికంగా ఇంటిలో సోదాలు నిర్వహించి స్టోర్ బియ్యాన్ని సీజ్ చేశారు. గ్రూపు లుగా విడిపోయి స్టోర్ బియ్యాన్ని ప్రజల వద్ద నుండి 16 రూపాయలు కొని తన ఇంటిలోనే నిల్వ ఉంచుకొని రాత్రి సమయాలలో కర్ణాటక తరలిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. బియ్యం బస్తాలును విజిలెన్స్ అధికారులు శుక్రవారం రాత్రి 11 గంటల వరకు లెక్కింపు ఇది జెసి గోడౌన్ కు తరలించినట్లు అధికారులు తెలిపారు. విజిలెన్స్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



**దాదాపు దశాబ్ద కాలానికి పైగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ ఆ పార్టీకి రాయలసీమలోని అనంత జిల్లాను బలమైన ప్రాంతంగా నిలపడంలో జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ విశేష కృషి చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలను శిరసా వహిస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి జన సైనికులను వరుణ్ కార్యోన్ముఖులను చేశారు.**

# జననేతకు పట్టం..




**జనసేనలో నూతనోత్సాహం**

**రాయలసీమలోనే అనంతకు ప్రాధాన్యత...**

**అహుడ చైర్మన్ టీసీ వరుణ్ ను కలిసేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తరలివస్తున్న నాయకులు...**

**అభివృద్ధిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్క్.. టీసీ వరుణ్**

### జననేతకు పట్టం జనసేనలో నూతన ఉత్సాహం..

ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులుగా జన సైనికులకు నాయకత్వం వహించిన జననేత టిసి వరుణ్‌కు కూటమి ప్రభుత్వం అహుడచైర్మన్ గా పట్టం కట్టడంతో జనసేన పార్టీలో నూతనోత్సాహం నెలకొంది. చాలా రోజుల తర్వాత జనసేనలో సందడి వాతావరణం కనిపిస్తోంది. జిల్లా అధ్యక్షుడు వరుణ్ కు సముచిత పదవి లభించ డంతో జనసైనికుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :**

కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత తొలి విడతలో కూటమి పెద్దలు విడుదల చేసిన నామినేటెడ్ పదవుల జాబితాలో అనంత జిల్లా జనసేన నాయకుల పేర్లు లేకపోవడంతో జనసేన పార్టీ లో నిర్లిప్తత చోటుచేసుకుంది. నవంబర్ 9వ తేదీన ప్రకటించిన రెండో విడత జాబితాలో జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ ను అహుడా చైర్మన్ గా ప్రకటించడంతో జనసేనలో జోష్ నెలకొంది.

### రాయలసీమలోని అనంతకు ప్రాధాన్యత..

గత వైసిపి ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేయడంలో అనంత జిల్లా నేతలు ముందు వరుసలో నిలిచారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ బలోపేతంలో భాగంగా ఏ కార్యక్రమం తలపెట్టిన అనంత జిల్లా అధ్యక్షులు వరుణ్ పలు పైలట్ ప్రాజెక్టులను విజయవంతం చేశారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్న ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన నాయకులు కార్యకర్తల్లో రోజు రోజుకు ఆశలు సన్నగిల్లుతూ వచ్చాయి. మొదటి విడతలో మొండి చేయి చూపడంతో నిరాశ నిస్పృహలకు లోనయ్యారు. అయినప్పటికీ జనసేన జిల్లా అధ్యక్షులు వరుణ్ స్థితప్రజ్ఞత ను ప్రదర్శిస్తూ పార్టీ కేడర్ కు అండగా నిలుస్తూ వచ్చారు. తాజాగా నవంబర్ 9వ తేదీన ప్రకటించిన రెండవ విడత నామినేటెడ్ పదవుల్లో రాయలసీమలోనే అనంత జిల్లాకు ప్రాధాన్యత ఇస్తూ.. ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించే అహుడ సంస్థకు చైర్మన్‌గా టీసీ వరుణ్‌ను నియమించడంతో జనసైనికుల సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి.




### అహుడ చైర్మన్ టీసీ వరుణ్ ను కలిసేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తరలివస్తున్న నాయకులు...

అహుడ చైర్మన్‌గా టీసీ వరుణ్ నియమితులు కావడంతో ఆయనను కలిసేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగానాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ప్రతి ఒక్క జనసేన కార్యకర్తకు తాను అండగా నిలుస్తానని..అన్నివేళలా మీకుఅందుబాటులో ఉంటాననిభరోసా ఇస్తున్నారు.

### అభివృద్ధిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మార్క్..వరుణ్

అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్లో రాజీ పడే ప్రసక్తే లేదు. అభివృద్ధిలో మా దేవుడు, తమ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్క్ చూపి, తనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి ఉంచిన నమ్మకాన్ని వందకు వెయ్యి శాతం నిలుపుకుంటానని వరుణ్ పునరుద్ఘాటించారు

# సర్వే నెంబర్ 153, 154
## భూమ్ భూమ్.. భూ మాయపై విచారణ షురూ!!

**- పక్కా ఆధారాలను బహిర్గతం చేసిన 'మేజర్ న్యూస్'**

**-నష్టపోవద్దంటూ హెచ్చరిస్తున్న సంబంధిత శాఖల అధికారులు**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** బూమ్ బూమ్ భూ"మాయ అంటూ 'నేటి దినపత్రిక సూర్య' నవంబర్ 14న అనంతనగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 153/1, 154/3లో దాదాపు 1.74 ఎకరాల్లో వారిది కాని స్థలంలో ఓ ఎన్‌క్లేవ్ కు శ్రీకారం చుట్టాలని, ఇందులో కూడా మరో మోసం దాగి ఉందని మాస్టర్ ప్లాన్ రోడ్లను మార్చేసి ఓ 60 సెంట్లు, నగరపాలక సంస్థకు గిఫ్ట్ డీడ్ రూపంలో ఇచ్చిన మరో 20 సెంట్లు కలిపేసుకుని బాలాజీ బిల్డర్స్ పేరుతో ఎన్‌క్లేవ్ రూపాంతరం చెందుతున్నదని వివరించాము. అది కూడా ఇందులోని మోసాలను స్పష్టంగా అందరికీ అర్థమయ్యేలా పక్కా ఆధారాలతో తెలియజేయడంతో ఉన్నతాధికారులు విచారణకు సిద్ధమైనట్లు తెలిసింది. అందులో భాగంగానే నేడు, రేపు పలువురు ఉన్నతాధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు తీసుకునేందుకు సన్నద్ధం అయ్యారని సమాచారం. ఇదిలా ఉంటే అలాంటి చోట్ల ప్లాట్లు కొనవద్దని పలువురు సంబంధిత శాఖ అధికారులు ప్రజలను హెచ్చరిస్తున్నారు.


భూమ్ భూమ్.. భూ మాయ!!

- ధనార్జనే ధ్యేయంగా అనంతలో ఎన్‌క్లేవ్ ఏర్పాటుకు శ్రీకారం
- మాస్టర్ ప్లాన్ రోడ్లు, నగరపాలక గిఫ్ట్ స్థలం కలిపేస్తూ మోసానికి సన్నద్ధం
- ఇల్లు లేని మధ్యతరగతి ప్రజానీకమే టార్గెట్

ఇది అనంత బస్టాండ్ సమీపంలో బాలాజీ ఎన్‌క్లేవ్ బాగోతం


భూమ్ భూమ్.. భూ మాయ!!

## దెబ్బతిన్న వరి రైతులను ఆదుకునేలా చర్యలు చేపట్టండి : బండారు కిన్నెరశ్రీ



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గంలోని యల్లనూరు మండలంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న వరి పంట రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని శింగనమల ఎమ్మెల్యే శ్రావణి శ్రీ సోదరి బండారు కిన్నెర శ్రీ అనంతపురం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ కు వినతిపత్రం అందించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి వ్యాపారులు ముందుకు రాని నేపథ్యంలో రైతులకు నష్టపరిహారం అందించేలా చూడాలని జాయింట్ కలెక్టర్ ని కోరడం జరిగిందని కిన్నెర శ్రీ తెలియజేశారు.

## కౌలు రైతులకు పంట రుణాలపై అవగాహన



**శింగనమల,మేజర్ న్యూస్** :శింగనమల రైతు సేవా కేంద్రంలో కౌలు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహ రావు,జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ తెలియజేశారు. బ్యాంకుల ద్వారా పంట ఋణ సదుపాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని వారు తెలిపారు.కౌలుదారు పత్రాలు పొందిన వారు 1,60,000 రూపాయలు వరకు ఎటువంటి సెక్యూరిటి లేకుండా పంట ఋణం పొందవచ్చునని తెలియజేశారు.కౌలుదారులు గుర్తింపు కార్డులున్నవారు వారు సాగు చేసిన పంట వారి పేరుతోనే నమోదు చేయించుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందించే రాయితీ విత్తనాలు,పెట్టుబడి రాయితీ,పంటల భీమా వంటి పథకాలు లబ్ది పొందుటకు అర్హులని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఓ టెక్నికల్ సునీత,శింగనమల ఎఓ అన్వేష్ కుమార్ , కెనరా బ్యాంక్ సిబ్బంది,పలువురు కౌలు రైతులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు గజమాలతో సన్మానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని లలిత కళాపరిషత్లో శనివారం నిర్వహించిన మాదిగల ఆత్మీయ సదస్సు లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను జిల్లా బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శిరిశాల అంజి శిరిశాల రాంబాబు, శిరిశాల మల్లికా, బలగొల్ల ,చిన్న మారెన్న మోతి దస్తగిరి బలగొల్ల కుళ్లాయప్ప శిరిశాల శేఖర, ,సిరిగిరి సూరి, జమ్మయ్య రాజు మాధవ ,మురళి, మోతి ఎర్రిస్వామి, నారాయణస్వామి, మోతి కుళ్లాయప్ప, రమణ ,లోకేష్, రాజేష్ ,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## 18న అనంతలో కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవం

### – జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి ఖుష్బూ కొఠారి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కనకదాస రాష్ట్రస్థాయి ఉత్సవం ఈనెల 18న అనంతపురం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి ఖుష్బూ కొఠారి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18న ఉదయం 10 గంటలకు పాతూరులోని గుత్తి రోడ్డులో ఉన్న కనకదాస విగ్రహానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, కురుబలతో పుష్ప మాలంకరణ, అనంతరం 11 గంటలకు గుత్తి రోడ్డు లో ఉన్న కేటీఆర్ కన్వెన్షన్ హాలులో రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవ సభ నిర్వహిస్తున్నట్లు డిడి తెలిపారు. కావున జిల్లాలోని ప్రజలు తరలివచ్చి కనకదాస జయంతి ఉత్సవాన్ని జయప్రదం చేయాలని డిడి కోరారు.

## సివిల్ సర్వీసు పరీక్షలకు ఉచిత శిక్షణ..



పుట్టపర్తి మేజర్ న్యూస్: యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు అర్హత గల ఎస్సీ, ఎస్టీ,బీసీ వర్గాలకు చెందిన వారికి సివిల్ సర్వీస్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని శ్రీ సత్యసాయి జిల్లా బీసీ సంక్షేమ సాధికారత అధికారి నిర్మలా జ్యోతి పేర్కొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు విజయవాడలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అర్హత గల అభ్యర్థులు నవంబర్ 24వ తేదీ లోపు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలన్నారు. నవంబర్ 27వ తేదీ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అందులో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ ఆధారంగా విజయవాడలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో బీసీలకు 66%, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 శాతం రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన వారికి విజయవాడలోని బీసీ భవన్ లో ఉచిత శిక్షణ ఉంటుందని తెలిపారు. సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు దరఖాస్తు చేయు అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కు లిస్టులు, కులం- ఆదాయం ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, ఫోటోలు జతపరిచి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యాలయంలో అందజేయాలన్నారు.

# పాత్రికేయుడికి న్యాయం చేస్తాం..

### - కేసు నమోదుపై విచారిస్తాం - కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి

**కదిరిటౌన్, మేజర్‌న్యూస్ :** కదిరి నియోజకవర్గ పరిధిలోని నల్లచెరువు మండల సూర్య పాత్రికేయుడిపై ఎస్ఐ అక్రమ కేసు నమోదు చేయడంపై శనివారం ఏపీయూడబ్ల్యూజే యూనియన్ పాత్రికేయులు కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి దృష్టికి తీసుకెళ్లారు. నల్లచెరువు మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ నందు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు, వారిస్థితిగతులు, హాస్టల్ వార్డెన్ సక్రమంగా విధులు నిర్వహించలేదని కథనం ప్రచురించడం జరిగింది. బీసీ హాస్టల్ వార్డెన్ లక్ష్మినారాయణ సదరు పాత్రికేయుడిపై ఆగ్రహం వ్యక్తం చేయడం, నడిరోడ్డుపై దుర్భాషలాడడం, ఆపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిఅక్రమ కేసు బనాయించిన విషయాన్ని ఏపీయూడబ్ల్యూజే యూనియన్ పాత్రికేయులు డీఎస్పీ శివనారాయణస్వామికి వివరించారు. డీఎస్పీ స్పందిస్తూ.. నల్లచెరువు మండల పాత్రికేయుడికి న్యాయం చేస్తామని, కేసు నమోదు చేసిన విషయాన్ని నల్లచెరువు పోలీసులతో మాట్లాడుతానని తెలిపారు. కాగా పాత్రికేయుడిని దూర్భషలాడిన హాస్టల్ వార్డెన్ లక్ష్మినారాయణపై చర్యలు తీసుకోవాలని శనివారం నల్లచెరువు పాత్రికేయులు అంతాకలిసి నల్లచెరువు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయాన్ని సైతం డీఎస్పీకి వివరించారు. హాస్టల్ వార్డెన్‌పై సైతం కేసు నమోదు చేయాలని డీఎస్పీని కోరారు. నల్లచెరువు పోలీసులు జరిగిన సంఘటనను విచారించకుండా ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేయడం ఏమిటని, విచారణ చేసి ఆపై తదుపరి చర్యలు చేపట్టివుంటే బాగుండేదన్నారు. పాత్రికేయుడిని దుర్భాషలాడడం, మరణాయుధంతో బెదిరింపు పాల్పడిన హాస్టల్ వార్డెన్ లక్ష్మినారాయణపై వెంటనే నమోదు చేయాలని డీఎస్పీని కోరారు.



### నల్లచెరువు ఎస్ఐ ఏకపక్షంగా కేసు నమోదు చేయడం తగదు – ఏపీయూడబ్ల్యూజే యూనియన్ పాత్రికేయులు

నల్లచెరువు ఎస్ఐ మక్బూల్ ఏకపక్షంగా నల్లచెరువు పాత్రికేయుడిపై కేసు నమోదు చేయడంపై ఏపీయూడబ్ల్యూజే యూనియన్ పాత్రికేయులు తప్పుపట్టారు. బీసీ హాస్టల్ వార్డెన్ లక్ష్మినారాయణ ఫిర్యాదు ఇచ్చారని, ఆపై వెంటనే కేసు నమోదు చేశారని, కానీ పాత్రికేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయకుండా ఎందుకు పక్కన పెట్టేశారో చెప్పాలన్నారు. నెలల కొద్ది ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచుకొనే పోలీసులు.. ఎలాంటి విచారణ చేయకుండా కేసు నమోదు చేయడం ఏమిటని? ప్రశ్నించారు. వెంటనే హాస్టల్ వార్డెన్‌పై కేసు నమోదు చేయాలని, లేనిపక్షంలో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని ఏపీయూడబ్ల్యూజే యూనియన్ డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాధిక్‌వలీ, జిల్లా యూనియన్ నాయకులు అమృతరాజ్, ఫారుక్, ఎలక్ట్రానిక్ మీడియా సంయుక్త కార్యదర్శి జాని, హరికుమార్, అమరనాథ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అపార్ జనరేషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం మేజర్ న్యూస్ :** అపార్ జనరేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అపార్ జనరేషన్ ప్రక్రియపై డిఈఓ, డివిఈవో, ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిరోజు 10 వేల నుంచి 15 వేల వరకు అపార్ జనరేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అపార్ జనరేషన్ లో అన్ని జూనియర్ కళాశాలలు, పాఠశాల ల్లో వేగంగా ప్రక్రియ జరిగేందుకు ప్రిన్సిపాల్, హెడ్మాస్టర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. వచ్చే మంగళవారం అనంతపురం డివిజన్ పరిధిలో, బుధవారం కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలో, గురువారం గుంతకల్లు డివిజన్ పరిధిలో డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, వారి సందేహాలను నివృత్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఈఓ ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజునాయుడు, డివిఈఓ వెంకటరమణ నాయక్, ఆధార్ నోడల్ అధికారి నారపరెడ్డి, ఏపీఎం నాగరాజు, పాల్గొన్నారు.

## అహుడా చైర్మన్ టిసి వరుణ్‌ని కలిసిన బిజెపి నాయకులు



శింగనమల,మేజర్ న్యూస్ :అనంతపురం జిల్లా అహుడా నూతన చైర్మన్ గా ఎంపికైన టిసి వరుణ్ ని శింగనమల బిజెపి నాయకులు సాకే శివశంకర్ ,గంగాధర్,బొమ్మన ఓబిరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిసి వరుణ్ ని అహుడా చైర్మన్ గా కూటమి ప్రభుత్వం ఎంపిక చేయడం సంతోషకరమనీ తెలియజేశారు.

## నల్లచెరువు బీసీ హాస్టల్ వార్డెన్ లక్ష్మీ నారాయణపై కేసు నమోదు చేయాలి

### - సీనియర్ పాత్రికేయులు గుమ్మల ధర్మా రెడ్డి
### - తహసీల్దార్ స్థానిక పోలీస్ స్టేషన్ లో పాత్రికేయులు ఫిర్యాదు

అమడగూరు, మేజర్ న్యూస్: నల్లచెరువు మండల సూర్య దినపత్రిక పాత్రికేయుడు బి సి హాస్టల్ లో నెలకొన్న సమస్యలపై విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రచురించడంపై బీసీ హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణ పాత్రికేయుడు పై కేసునమోదు చేయించడంపై మండల పాత్రికేయులు తీవ్రంగా ఖండించారు. బిసి హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణపై వెంటనే కేసు నమోదు చేయాలని తహసిల్దార్ రామనాథరెడ్డి, పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ కు సీనియర్ పాత్రికేయులు గుమ్మల ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయులు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హాస్టల్ సమస్యలు, విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వానికి, జిల్లా ఉన్నతాధికారులకు తెలియజేసేందుకు సూర్య పాత్రికేయులు వార్తలు ప్రచురించడంతో అది జీర్ణించుకోలేక బిసి హాస్టల్ వార్డెన్ తన ఇష్టారాజ్యంగా పాత్రికేయులపైన నానా బూతులు తిడుతూ తన ఒక ఉద్యోగి అని మరచి నడిరోడ్డుపై పాత్రికేయులపై దురుసుగా వ్యవహరించడం సిగ్గుచేటని, హాస్టల్ పై వార్డెన్ పై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వెంటనే అరెస్ట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లచెరువు బీసీ హాస్టల్ వార్డెన్ తన ఉద్యోగి అని మరచి వీధి రౌడీల్లా నడిరోడ్డుపై పాత్రికేయులపై బూతులు తిట్టడం సమంజసం కాద న్నారు. అంతటితో ఆగకుండా పాత్రి కేయులు పై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గ చర్య అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు పాత్రికేయుల పై దూషించిన,దాడికి పాల్పడిన వారిపై ఐదు సంవత్సరాల జైలు శిక్ష తో పాటు ఐదు లక్షల రూపాయల జరిమానా అమలు చేయాలని హాస్టల్ వార్డెన్ పై కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు ధర్మా రెడ్డి, గంగాధర్,మారుతి, లక్ష్మీపతి,రవి, దొడ్డేప్ప, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ లక్ష్మయ్య స్వామి ఆరాధన మహోత్సవం

- ఆలయ అభివృద్ధి కమిటీ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తిక్క స్వామి నగర్ (శివానగర్) తుమ్మల రైల్వే గేటు వద్ద గల (శ్రీ లక్ష్మయ్య స్వామి అవధూత వారి (తిక్క స్వామి) 35వ ఆరాధన మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ వారు మాట్లాడుతూ తిక్క స్వామి చిత్రపటానికి వివిధ పూలమాలలతో అలంకరించి, ప్రత్యేక పూజలను నిర్వహించారు. భజన బృందములచే భజన కార్యక్రమములు కూడా నిర్వహించిన తీరు భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. పూజారి అన్నం బాలయ్య, గంటాపురం గోపాల స్వామి ఆధ్వర్యంలో విశేషంగా పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తిక్క స్వామి ఆశ్రమ స్థలదాతలు కీర్తిశేషులు బండి చిన్న సంజీవప్ప సన్స్, ఎస్. రామకృష్ణారెడ్డి అండ్ సన్స్, బండారు చెన్నప్ప అండ్ సన్స్ కీర్తిశేషులు రంగం నడిపి రంగయ్య సన్స్ వారికి కూడా కృతజ్ఞతలను తెలియజేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు వేలాదిమంది భక్తాదులతో ఆలయం కిటకిటలాడింది. తదుపరి వేలాదిమందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు, సేవా కార్యకర్తలు, పట్టణ, గ్రామీణ భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 19న ఉచిత గుండె వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి..

- తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు



**రామగిరి మేజర్ న్యూస్** ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని రామగిరి మండలం తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్ మరియు సిద్ధార్థ ఆధ్వర్యంలో ఈనెల 19న మంగళవారం నసనకోటలో నిర్వహించబోయే ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు. మార్క్ సూపర్ స్పెషాలిటీ గుండె ఆసుపత్రి వారిచే ఈ ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఈ హాస్పిటల్ నందు ఎన్టీఆర్ వైద్య సేవ సదుపాయం కూడా అందుబాటులో ఉంది అని తెలియజేశారు. గుండె నొప్పి, గుండె దడ, ఆయాసం ,కళ్ళు తిరగడం ,గుండెలో మంట రావడం ఇలాంటి సమస్యలతో బాధపడుతున్న వారు కూడా ఈ వైద్య శిబిరంలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. పైన తెలియజేసిన పరీక్షలు మెడికల్ క్యాంపులో మాత్రమే జరుగుతాయని ఈ క్యాంపు మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్, డాక్టర్ రామ్మోహన్ ,టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని ఆయన తెలిపారు.

## సీనియర్ సిటిజన్లు ఆర్టీసీలో

## 25 శాతం రాయితీతో ప్రయాణం చేయవచ్చు

- డిపో మేనేజర్ సత్యనారాయణ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇకనుంచి సీనియర్ సిటిజన్ వారికి ఆర్టీసీ బస్సుల్లో 25 శాతము రాయితీతో తో ఆంధ్రప్రదేశ్లో ఎక్కడైనను కూడా ప్రయాణించవచ్చునని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ అనగా 60 సంవత్సరాలు వయసు దాటిన వారు ఆధార్, పాన్ కార్డ్ ,డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు కార్డు, రేషన్ కార్డ్, సీనియర్ సిటిజన్ కార్డ్ ఉన్నవారు అందరూ అర్హులని తెలిపారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన సీనియర్ సిటిజన్ వారు కూడా ఏపీలో ఎక్కడైనా 25 శాతం రాయితీతో ప్రయాణం చేయవచ్చునని తెలిపారు. గతంలో కేవలం ఎక్స్ప్రెస్ పల్లె వెలుగులోనే అవకాశం ఉండేదని, కానీ ప్రస్తుత ప్రభుత్వం అన్ని బస్సుల్లో ప్రయాణం చేసే అవకాశమును కల్పించడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## క్విజ్ పోటీలో ప్రతిభ చాటిన విద్యార్థిని పావని



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల ఆంధ్రప్రదేశ్ సిఐడి అధికారులు, ధర్మవరం పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ చట్టాల అవగాహన సదస్సులో నిర్వహించిన క్విజ్ పోటీ యందు శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల విద్యార్థిని పావని ప్రథమ బహుమతిని గెలుపొందడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి ,ప్రిన్సిపాల్ హర్షవర్ధన్ తెలిపారు. అనంతరం పావని ను కరెస్పాండెంట్, డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఏవో రమేష్, అధ్యాపక బృందం, బోధ నేతల బృందం, అభినందిస్తూ జీవితంలో మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## ధర్మవరం సినీ దర్శకుడు

## చంద్రకాంత్‌కు ఉత్తమ సినిమా అవార్డు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇటీవల జిఎంఎస్ గ్యాలరీ ఫిలిమ్స్ బ్యానర్ లో విడుదలైన 'సేద్యం సినిమా' గత పది సంవత్సరాలుగా రాయలసీమలో జరిగిన రైతుల ఆత్మహత్యలపై ధర్మవరం పట్టణం ఎర్రగుంటకు చెందిన సినీ డైరెక్టర్ పసుపులేటి చంద్రకాంత్ కు ఇటీవల మద్రాస్ లోని చెన్నై నగరంలో జరిగిన ఎం ఈ ఐ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డులో సేద్యం సినిమాకి జాతీయ ఉత్తమ సినిమా అవార్డు లభించిందని పసుపులేటి చంద్రకాంత్ తెలిపారు. అనంతరం చంద్రకాంత్ మాట్లాడుతూ తాను తీసిన సినిమాకు జాతీయ ఉత్తమ సినిమా అవార్డు రావడం తెలుగు జిల్లాలకు గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సినిమాలను తీస్తాను అని తెలిపారు. ఈ అవార్డును ఎం ఈ ఐ సంస్థ చైర్మన్ మీదుగా అందుకోవడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నానని సంతోషాన్ని వ్యక్తం చేశారు. తదుపరి డైరెక్టర్ పై చిత్ర బృందము, పలువురు అభినందనలు తెలిపారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

- డీఎంహెచ్ఓ

**రొద్దం, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మంజు వాణి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరైన సిబ్బంది గురించి వైద్యురాలు భాగ్యలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. డీప్ ఫ్రిజ్, ఐఎల్ఆర్ వ్యాక్సినేషన్లను పరిశీలించారు. అనంతరం ల్యాబ్ నందు రోగులకు అందు వైద్య పరీక్షల గురించి ఆరా తీసి ఇంకా మెరుగైన పరీక్షలు అందించాలని ల్యాబ్ టెక్నీషియన్ కు తెలిపారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో మెనూ ప్రకారం గురించి ఆరా తీసి పిల్లలకు హ్యాండ్ వాచింగ్ పర్సనల్ మరియు పరిసరాల పరిశుభ్రత గురించి తెలిపారు. ఆర్ బి ఎస్ కే లో భాగంగా అంగన్వాడి సెంటర్ నందు చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించి పరీక్షలు నిర్వహించిన తీరును వెంటనే ఆర్బిఎస్కె యాప్ నందు పొందుపరచాలని ఏఎన్ఎం తెలిపారు.



## కాశీవిశ్వనాథ ఆలయంలో అభిషేకాలు

-ప్రత్యేక పూజలు నిర్వహించిన అలయ అర్చకులు ద్వారకానాథ్ శర్మ



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని అతిపురాతన దేవాలయంగా ఖ్యాతిని పొందిన కాశీవిశ్వనాథ దేవాలయంలో ఈశ్వరునికి భారీ ఎత్తున అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక శనివారం పురస్కరించుకుని ఆలయంలో పట్టణానికి చెందిన పలువురు భక్తులు అభిషేకాలకు దాతృత్వం వహించడం తో ప్రత్యేక పూజలను చేపట్టినట్టు అర్చకులు ద్వారకానాథ్ శర్మ పేర్కొన్నారు. ఈ అభిషేకాలు, అర్చనలు వివిధ పూజలు నవంబరు 2వతేదీ నుంచి ప్రారంభమై డిసెంబరు 2వ తేదీ వరకు కొనసాగిస్తామన్నారు. దీంతో కార్తీక మాస పూజలు పూర్తవుతాయని ఆయన పేర్కొన్నారు.

## స్వాతంత్ర్య సమరంలో

## గ్రంథాలయ ఉద్యమం కూడా భాగమే..

-గ్రంథాలయ అధికారి వెంకటేష్



**రామగిరి మేజర్ న్యూస్:** స్వాతంత్ర సమరంలో గ్రంథాలయ ఉద్యమం కూడా ఒక భాగమేనని గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా మాజీ ఎంపీపీ పరందామ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు చిత్రపటాలకు పూలమాలవేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పేపర్ శ్రీనివాసులు మనోహర్ నాగరాజు కే మల్లికార్జున కే సురేష్ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులకు నివాళులు



**రొద్దం, మేజర్ న్యూస్ :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా శనివారం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖ ఎస్ఆర్ రంగనాథన్, పోతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య, వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారి నాగరాజు, జిల్లా పరిషత్ పాఠశాల క్లర్క్ పెద్దావలి, పాఠకులు పాల్గొన్నారు.

## వానవోలులో జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు



**గోరంట్ల, మేజర్న న్యూస్ :** గోరంట్ల మండలపరిధిలో ని వానవోలు జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వానవోలు గ్రామంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకులకు, కార్యకర్తలకు సభ్యత్వం వల్ల రూ. 5లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించారని ప్రతి ఒక్కరూ సభ్యత్వం నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు, హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ జిలాన్, స్టోర్ డీలర్ రాఘవ నాయుడు, సీనియర్ నాయకులు రఫీ, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్ మరియు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.

## పాఠశాలలో ముళ్లకంపలు తొలగింపు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో వాడిపల్లి మండలం పరిషత్ పాఠశాలలో ముళ్ళ కంపలను తీయించడం జరిగింది. ఉపాధ్యాయులు ముళ్ల కంపల వల్ల పాములు వస్తున్నాయని విద్యార్థులకు ఇబ్బందిగా ఉందని మాజీ సర్పంచ్ నిడుమామిడప్ప, స్టోర్ డీలర్ రమణాలకు తెలిపారు. ఈ సందర్భంగా వారు సొంత నిధులతో జెసిబిని ఏర్పాటు చేసి ముళ్ళ కంపలను తొలగించి శుభ్రం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని అభినందించారు. డీలర్ రమణ, మాజీ సర్పంచ్ నిడిమామిడి, రెడ్డిచెరువుపల్లి పంచాయతీ, వడ్డిపల్లి మండల పరిషత్ పాఠశాల ఆవరణలో చెట్లు ముళ్లకంపలు ఎక్కువ అవ్వడంతో క్లాప్ మిత్రులు లేనందున జేసీబీతో తొలగించడం జరిగింది.

## తిరుమల తిరుపతికి బయలుదేరిన పాదయాత్ర బృందం

**హిందూపురం మేజర్ న్యూస్:** పట్టణంలోని బాలాజీనగర్ లో వెలిసిన శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఆధ్వర్యంలో శనివారం తిరుమల తిరుపతికి పాదయాత్ర బృందం బయలుదేరింది. ఈ సందర్భంగా పాదయాత్ర బృందం సమక్షంలో



వేదమంత్రాలతో శ్రీదేవి భూదేవి వెంకటేశ్వర స్వామి విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు, పాదయాత్ర బృందం కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, కిష్టప్ప ఆధ్వర్యంలో3వ తిరుమలతిరుపతి పాదయాత్ర బృందం బయలుదేరింది. ఆలయ అర్చకుడు ఆలయ కమిటీ సభ్యులకు. పాదయాత్ర బృందం సభ్యులకు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం గోవిందా గోవిందా అనే నామస్మరణంతో తిరుమల తిరుపతికి పాదయాత్ర 550 మందితో ఈ పాదయాత్రలో పాల్గొని బయలుదేరారు ,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, నామాల రవి ,పాదయాత్ర బృంద సభ్యులు పురుషోత్తం రెడ్డి ,బాలాజీ, బేకరీ వెంకటేష్, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతకు తెదేపా నాయకులు ఘన సన్మానం



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ కేంద్రంలో ఆర్ ఎం పి వైద్యులుగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడుకు ఇటీవల రాయచోటిలోని పి ఆర్సి కార్యాలయంలో సోమరాజు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా నేషనల్ అవార్డు గ్రహీతకు శనివారం స్వాతి క్లినిక్ నందు తెదేపా నాయ కులు దుశ్శాలవలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్, మండల మహిళా నాయకురాలు దంపతులు పాల. అంజనమ్మ, మాజీ కండక్టర్ కిష్టప్ప తదితరులు సన్మానించడం తో పాటు అభినందనలు తెలియజేశారు. అవార్డు గ్రహీత డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు మరిన్ని ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని, మరిన్ని అవార్డులు భవిష్య త్తులో పొందాలని, ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ రెడ్డి, డి హనుమంత్ రెడ్డి. బయారెడ్డి, శ్రీనివాసులు, డైరెక్టర్ ఎన్ నరసింహులు, బి విశ్వనాథ్,ఎస్. కేశవ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.రవికుమార్, కె బి మంజునాథ్ రెడ్డి, డి సూర్యనారాయణ రెడ్డి, యానిమేటర్లు మహేంద్ర నాయక్, ఎస్.సూర్యనారాయణ రెడ్డి, డి. కేశవరెడ్డి, వలం కిష్టప్ప, కే. నరసింహులు, జింకల కిష్టప్ప, నాయకులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ఫాం లో జరిగిన రైలు ప్రమాదంలో ఉత్తర ప్రదేశ్ కు చెందిన ప్రభు అనే వ్యక్తి శనివారం ఉదయం మృతి చెందాడు. రైలు నుంచి జారిపడి మృతి చెందాడు లేక రైలు ఎక్కే సమయంలో దిగే సమయంలో ప్రమాదం చోటుచేసుకుని మృతి చెందాడు అనేది పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. ఒకటవ ప్లాట్ మ్ పై పడి ఉన్న అతనిని గమనించిన తోటి ప్రయాణికులు విషయాన్ని రైల్వే పోలీసులకు అందజేశారు. దీంతో సంఘటన స్థలాన్ని రైల్వే హెడ్ కానిస్టేబుల్ దాము పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోద చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కంది పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి : ఏవో



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : కంది పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి తెలిపారు. ఏవో లోకేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో దాదాపు 1741 ఎకరాలలో రైతులు కంది పంట సాగు చేస్తు న్నారు. ప్రస్తుతం కంది పంట పూత, పిందె దశలలో ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో పంటను పరిశీలించి నప్పుడు ఆకు చుట్టు పురుగు లేదా పూత పురుగు, అలాగే కాయ తొలుచు పురుగు, రసం పీల్చే పురుగులు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించడం జరిగింది. కనుక త్వర తగిలిన సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు.నివారణ చర్యలో భాగంగా ఆకు లేదా పూత చుట్టు పురుగు నివారణకు 2 మిల్లీమీటర్ /లీటర్ నీటికి, కాయ తొలుచు పురుగు నివారణకు లాంబడా సైహలొత్రిన్ మిల్లీమీటర్/లీటర్ నీ టికీ లేదా ఇండిక్ కార్బ్ ఒక మిల్లీమీటర్ 1/లీటర్ నీటికి అలాగే మచ్చల పురుగు, రసం పీల్చే పురుగుల నివారణకు నోవా ల్యూరోన్ వన్ మిల్లీమీటర్/లీటర్ నీటికి లేదా ఏమ మీక్టిన్ బెంజొయేట్ 0.4 గ్రాముల /1 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని వ్యవసాయ అధికారి సూచించారు.

# ‘కలం’కు సంకెళ్లు సరికాదు..

### – టిడిపి యువ నాయకులు కిరణ్ నాయుడు



కదిరి, మేజర్ న్యూస్ : పాత్రికేయ రంగంలో ఉన్న నిజాలను సమా జానికి చూపుతూ. వాటి పరిష్కారానికి కృషి చేసే జర్నలిస్టులపై నోటి దురుసు, అక్రమ కేసులు బనాయిం చడం సమాజానికి మంచిది కాదు టిడిపి యువ నాయకులు కిరణ్ నాయుడు పేర్కొన్నారు. ‘కలం కు సంకెళ్లు ఏమిటంటూ ప్రశ్నించారు. మండల కేంద్రంలో బీసీ వసతి గృహం పనితీరు పట్ల కథనాన్ని ప్రచురించిన సూర్య పత్రిక పాత్రికే యుని పై హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణ అక్రమ కేసు నమోదు చేయించి, బెదిరింపులకు దిగడం చేయమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజాన్ని మేల్కొలిపి సరైన బాటలు నడిపేందుకు కృషి చేస్తున్న జర్నలిస్టు లను ఇబ్బంది పెడుతున్న హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

## పాత్రికేయుడిపై అక్రమ కేసులు బనాయించిన వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండలం సూర్య పాత్రికేయుడు పై అక్రమ కేసు బనాయించిన బీసీ హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మండల పాత్రికేయులు డిమాండ్ చేశారు. నల్లచెరువు మండలం లో ఉన్న ప్రభుత్వ బీసీ బాలరు వసతి గృహంలో విద్యార్థు లకు సరియైన సౌకర్యాలు కల్పించకపోవడంతో వార్డెన్ నిర్లక్ష్యం కారణంగా పేద పిల్లల దుస్థితిపై వార్త కథనాలు రాస్తే అందుకు జీర్ణించుకోలేని వార్డెన్ లక్ష్మీనారాయణ స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరులపై అక్రమ కేసు బనాయించడం, నడిరోడ్డులో అసభ్యకరంగా దూషించడం పట్ల నల్లమాడ మండల పాత్రికేయుల సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘటన పట్ల ఖండించడం జరిగింది. వార్డెన్ లక్ష్మీ నారాయణ నల్లచెరువు, కదిరి రూరల్ మండలం పట్నం, తలుపుల మండల కేంద్రంలో బీసీ హాస్టల్ తదితర ప్రాంతాలలో ఇన్చార్జిగా కొనసాగుతున్నారని తప్పుచేసి చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడం కోసం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం బాధాకరమన్నారు. ఈ సంఘటన పట్ల నల్లమడ పాత్రికేయుల సంఘం తరపున సోమవారం రోజున తహసిల్దార్, నల్లమాడ పోలీస్ స్టేషన్లో వినతి పత్రాలు అందచేయునున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు బి గంగులప్ప, మహమ్మద్ వలీ, సోమశేఖర్, మోహన్ రెడ్డి, వేణుగోపాల్, గంగులయ్య, మనోహర్, నాగేందర్ తదితరులు ఉన్నారు.

## నల్ల చెరువు బీసీ హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

### – తహసిల్దార్, ఎంపీడీవోలకు వినతి పత్రం సమర్పించిన ఓడి చెరువు పాత్రికేయ బృందం

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** నల్లచెరువు సూర్య దినపత్రిక విలేఖరి పై దురుసుగా ప్రవర్తిం చిన బీసీ హాస్టల్ వార్డెన్ లక్ష్మీ నారాయణపై చర్యలు తీసుకోవాలంటూ శనివారం ఓబులదేవర చెరువు పాత్రికేయుల బృందం తాసిల్దార్ అనంత చారి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ లకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యుడు వసంతం భుజంగరావు, సీనియర్ పాత్రికేయులు షాజ హాన్ , లక్ష్మన్నలు మాట్లాడుతూ వాస్తవాలను వెలికి తీసి విద్యార్థుల సమస్యలను గుర్తించి వార్తలు రాసిన సూర్య విలేకరి పై దురుసుగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజా స్వామ్యంలో నాలుగో స్తంభంగా పిలవబడే పత్రికా వ్యవస్థ పై ఇలా దిగజారుడుగా వ్యవహరించడం సదరు వార్డెన్ కు తగదని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఓడి చెరువు పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ బుద్దల గోపీనాథ్ రెడ్డి, ప్ర ప్రధాన కార్యదర్శి కుంచపు శ్రీనివాసులు రంగప్ప, చంద్రశేఖర్ రెడ్డి, ఆదిమూర్తి ఫయాజ్ భాష విశ్వనాథరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీకాళ నరసింహులు, బాల రాజు తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయుడిపై అక్రమ కేసులు బనాయించడం సరికాదు..

### – టిడిపి నాయకులు ఎద్దుల అంజినప్ప

నల్లచెరువు, మేజర్ న్యూస్: నల్లచెరువు బీసీ హాస్టల్ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు, సిబ్బంది పనితీరుపై కథనంగా రాసిన నల్ల చెరువు సూర్య పత్రిక పాత్రికేయునిపై హాస్టల్ వార్డెన్ లక్ష్మీ నారాయణ దురుసుగా మాట్లాడడం అక్రమ కేసు బనాయించడం, రోడ్లపై మండల పాత్రికేయులను వ్యక్తిగత దూషణలు చేస్తూ భయాం దోళనకు గురి చేయడం సరికాదని టిడిపి నాయకులు ఎద్దుల అంజినప్ప పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉన్న పత్రికా రంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవిం చాలని. మర్యాద పూర్వకంగా మెలగాలని పాత్రికేయులపై దుర్భాషలాడిన హాస్టల్ వార్డెన్ లక్ష్మీ నారాయణపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

## పాత్రికేయుడిపై కేసు నమోదు హేయమైన చర్య

### – తెలుగు యువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్



తనకల్లు, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండలంలో శుక్రవారం బీసీ హాస్టల్లో నాణ్యత గల భోజనం చేస్తున్నారా లేదా, హాస్టల్ లో ఉంటున్న పిల్లలకు భోజనం సరిగ్గా పెడుతున్నారా లేదా, విద్యార్థులం దరికీ సరైన వసతులు ఉన్నాయా లేదా అని విచారణ చేయడానికి వచ్చిన విలేకరులను బిసి హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణ దురుసుగా మాట్లాడటంతో హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణ ప్రవర్తన మార్చుకోవాలని విలేకరులకు క్షమాపణ చెప్పి వారితో సఖ్యతగా మెలిగే విధంగా నడుచుకోవాలని తనకల్లు మండల తెలుగు యువత అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కావడి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో విలేకరుల పాత్ర పనితీరు ప్రముఖమైనది. అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేస్తున్నాయి. పత్రికలు వాస్తవాలను తెలియ జేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు నిష్పక్షపా తంగా పనిచేస్తున్నాయని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు ప్రభుత్వానికి తెలియజేస్తూ సమాజాభివృద్ధిలో కీలకమని తెలిపారు. అలాంటి విలేకరులను అధికారులు గానీ రాజకీయ నాయకులు గాని ఎవరైనా కూడా విలేకరులను దురుసుగా మాట్లాడకూడదని విలేకరులతో సఖ్యతగా ఉంటూ వారి పనితీరుకు సహకరించే విధంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు. నల్లచెరువు ఎస్సై విచారణ జరపకుండా ఏకపక్షంగా ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేయడం తగదన్నారు.

## బీసీ హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణ తీరు సరికాదు

### – జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం



తనకల్లు, మేజర్ న్యూస్ :నల్లచెరువు బీసీ హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణ పాత్రికేయుడు పై దురుసుగా ప్రవర్తించడం ఆపై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయించడం జరిగిందని, హాస్టల్ వార్డెన్ తీరును మండల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు సోంపాళ్యం నాగభూషణం తప్పు పట్టారు. సదరు పాత్రికేయుడికి క్షమాపణ చెప్పాలని, పాత్రికేయుడు పై బనాయించిన కేసును వాపస్ తీసుకోవాలని జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాళ్యం నాగభూషణం డిమాండ్ చేశారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను పాత్రికేయులు పత్రికల్లో రాయడం జరుగుతుంది, హాస్టల్లో ఏం జరుగుతా ఉంది పిల్లలకు భోజనాలు సక్రమంగా పెడుతున్నారా లేదా హాస్టలు శుభ్రంగా ఉందా లేదా పిల్లలు భవిష్యత్తు ఎలా ఉంది తెలుసుకొనేందుకు వచ్చిన పాత్రికేయుని దూషించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిం చారు. వార్డెన్ ఉన్నప్పుడు హాస్టల్కు ఎందరో వస్తుంటారు పోతుంటారు వారిని మర్యాదగా పలకరించడం ఆయన బాధ్యత అన్నారు. పత్రికా స్వేచ్ఛను భంగం కలిగి విధంగా ఎవరు మాట్లాడిన సహించేది లేదుజిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాళ్యం నాగభూషణ హెచ్చ రించారు. పాత్రికేయులకు మద్దతుగా ఉంటామని తెలిపారు.

# రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించండి...

## - రోడ్డు ప్రమాదాలు నివారించండి - ఎస్పీ పి.జగదీష్ పిలుపు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రోడ్డు భద్రతా నియమాలు ప్రతీ ఒక్కరూ పాటించి రోడ్డు ప్రమాదాలు నివారించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలు నిలువరించడం అందరి బాధ్యతగా గుర్తించి పోలీసులతో సహకరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాలు- అనర్థాలపై ప్రజల్లో అవగాహన తీసుకురావడంతో పాటు రోడ్డు భద్రతా నిబంధనలు పాటింపుపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పోలీసులకు సూచించారు. జిల్లాలో తరుచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను విశ్లేషిస్తే అధిక శాతం నిబంధనలు ఉల్లంఘిస్తున్నట్లు వెల్లడవుతోందన్నారు. మైనర్లు డ్రైవ్ చేయడం... హెల్మెట్, సీటు బెల్టు ధరించకుండా వాహనాలు నడపడం... త్రిబుల్ రైడింగ్ , మద్యం సేవించి డ్రైవ్ చేయటం... అధిక లోడ్ తో వెళ్తుండటం, అతి వేగంగా డ్రైవ్ చేయడం, తదితర కారణాలుతో పాటు చిన్న చిన్న



నిర్లక్ష్యాలు వల్ల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఫలితంగా అర్ధాంతర మరణాలు సంభవించి కుటుంబ సభ్యులను అనాథలుగా మిగుల్చుతున్నారన్నారు. అందుకే రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు.గడచిన 24 గంటలలో హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 513 కేసులు నమోదు చేశారు. రూ. 1,10,835/- లు ఫైన్స్ వేశారు. బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 50 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 10 కేసులు నమోదు చేశారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు , అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పం దంగా సంచరిస్తున్న అపరిచితులు 108 మందిని తనిఖీలు చేసి ఆరుగురిని పోలీసు స్టేషన్లకు తరలించారు. రాత్రి వేళ ఏటిఎం కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 154 ఏటిఎం సెంటర్లను తనిఖీ చేశారు.

# సత్యసాయి బాబా జయంతి వేడుకలకు పటిష్ట పోలీస్ భద్రతా ఏర్పాట్లు

## - ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు : ఎస్పీ వి రత్న

**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి బాబా 99,జయంతి వేడుకల కు, విఐపి లు, వివిఐపీలు లు రానున్న నేపథ్యంలో, జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ముందస్తు పోలీస్ భద్రత ఏర్పాట్లపై శుక్రవారం సాయంత్రం ప్రాథమికంగా శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ గారితో కలిసి ఏర్పాట్ల పై పోలీస్ అధికారులతో సమీక్షించారు. ఈ నెల 18 నుండి 24 వరకు జరుగునున్న శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకల కు వచ్చే వివిఐపి, వీఐపీలు, దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు కోసం పోలీస్ శాఖ చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లు తదితర విషయాలపై ఆర్జె రత్నాకర్ తో ఎస్పీ చర్చించారు. ట్రస్టు, పోలీస్ శాఖ వారి సమన్వయంతో ఈ వేడుకలలో ఎటువంటి లోటుపాట్లు, సమస్యలు తలెత్తకుండా లేకుండా విజయవంతం చేసే విధంగా చూడాలన్నారు. ప్రశాంతి నిలయం, పుట్టపర్తి ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ : శ్రీ సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలకు పటిష్ట పోలీస్ కట్టుదిట్ట భద్రత ఏర్పాట్లు చేయనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ వి.రత్న శుక్రవారం ం



సత్యసాయి ఎయిర్పోర్ట్ నుండి వెళ్లే ప్రధాన రహదారి, గణేష్ సర్కిల్, చిత్రావతి రోడ్డు సత్యమ్మ గుడి, రథోత్సవం జరిగే ప్రాంతాలను పరిశీలించి ఎక్కడెక్కడ ఎటువంటి బందోబస్తు ఏర్పాటు చేయాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎస్పీ ముందస్తుగా పరిశీలించారు. అనంతరం, ప్రశాంతి నిలయంలో ఎలాంటి భద్రత చర్యలు చేపట్టాలా అన్న విషయాలపై ఎస్పీ పర్యటించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకలను విజయవంతం చేసేందుకు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా వేడుకలలో పాల్గొనేందుకు దేశ, విదేశాల నుండి భక్తాదులు ప్రజలు పాల్గొనే అవకాశం ఉంటుందని అందువల్ల ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా చూడాలన్నారు. అలాగే ట్రాఫిక్, పార్కింగ్ సమస్య కలెత్తకుండా నియంత్రణ చర్యలు ఏ విధంగా చేపట్టాలో తెలియజేశారు. గణేష్ గేట్ గోపురం, వెస్ట్ గెట్, శాంతిభవన్, సాయి కుల్వంత్ , భోజన సముదాయాల శిబిరాలు, ఎస్పీ పరిశీలించి ప్రశాంతి నిలయం పరిసర ప్రాంతాల లోపల , బయట గట్టి బందోబస్తు చేపట్టాలన సూచిం చారు. ఈ నెల 18 నుండి 24 వరకు శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. ఎస్పీతో పాటు, అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, డీఎస్పీ విజయ్ కుమార్, ఎఆర్ డిఎస్పీ జెడ్ విజయ్ కుమార్, ఎస్బి సిఐ, బాలసుబ్రమణ్యం రెడ్డి, సిఐలు సునీత, సురేష్, ప్రవీణ్ కుమార్, ఆర్ఐలు వలి, రవికుమార్, మందిరం ఎస్సై రమణ, ఆర్ఎస్ఐలు ప్రదీప్ సింగ్, వెంకటేశ్వర్లు, ప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులకు అంకితం

## - 30 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

## -ఉమ్మడి అనంతపురము జిల్లా మాదిగల ఆత్మీయ సదస్సులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**మాదిగల 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం.... ఎన్నో ఒడిదుడుకులు తరువాత సుప్రీంకోర్టు ఆగష్టు 1న ఎస్సీ వర్గీకరణ సమర్ధనీయమని, రాష్ట్రాల పరిధిలోనే వర్గీకరణ చేసుకోవచ్చునని తీర్పు ఇవ్వడం మాదిగల విజయమని, ఈ విజయం మాదిగ అమరవీరులకు అంకితమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన అనంతరం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జిల్లాల పర్యటనల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని లలితా కళాపరిషత్‌లో ఉమ్మడి జిల్లా ఎమ్మారీఎస్ నాయకులు, కార్యకర్తల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు నగరంలోని జెడ్పి కార్యాలయ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు మందకృష్ణకు తప్పెట్లతో పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. అక్కడే అంబేద్కర్ విగ్రహానికి మందకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం అక్కడి నుంచి ర్యాలీగా వేలాది మందితో సప్తగిరి సర్కిల్ మీదుగా లలిత కళాపరిషత్ వరకు ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరగోపాల్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ముఖ్య అతిథి మందకృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ దేశస్వాతంత్ర్యం తరువాత సాగిన అతిపెద్ద ఉద్యమం... ఎస్సీ వర్గీకరణ ఉద్యమం అన్నారు.30 ఏళ్ల



సహకరించిన ప్రభుత్వ ఉద్యోగలకుమీడియాకు,పోలీసులకు మందకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు రెండు నెలల వ్యవధికి ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయడాన్ని స్వాగతీస్తున్నామన్నారు. ఈ సదస్సులో ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ్ ,ఎం.ఈ.ఎఫ్. జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వై.గంగాధర్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బండారు కదిరప్ప, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు మన్నెపాకుల రమేష్, శ్రీ సత్యసాయి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పలక అంజనేయులు, శ్రీ సత్యసాయి జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షుడు గునివాండ్ల నాగేంద్రనాథ్, ఎంఎస్పి నాయకులు కెబి మధు, ఎంఎస్‌పీ నాయకులు పెద్దిరాజు, ఆదినారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు బీసీఆర్ దాస్, బండారు చంద్రశేఖర్, మాదిగ మహిళ సమాఖ్య నాయకురాలు స్వతంత్ర కుమారి, కొమ్మూరి సునీత, విహెచ్పిఎస్ నాయకులు పెద్దన్న, మాదిగయువసేన నాయకుడు బాణాశి శీనా తదితరులు పాల్గొన్నారు.

పోరాటం తరువాత 2024 ఆగష్టు 1న సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడం మాదిగల పోరాటానికి దక్కిన విజయమన్నారు. ఈ పోరాటంలో అమరులైన మాదిగ వీరులకు, శ్రమించిన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలకు,

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిసిన తరిమెల వంశీగోకుల్ రెడ్డి



శింగనమల,మేజర్ న్యూస్ : అమరావతి తాడేపల్లిలోని వైయస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో వైసిపి అధ్యక్షులు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు శింగనమల నియోజకవర్గంనకు చెందిన తరిమెల వంశీగోకుల్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా తరిమెల వంశీగోకుల్ రెడ్డి మాట్లాడుతూ శింగనమల నియోజవర్గంలో వైయస్సార్ సీపీ పార్టీపై పలువు అంశాలనూ మాజీ సీఎం వైయస్ జగన్ తనతో చర్చించినట్లు తెలియజేశారు. శింగనమల నియోజవర్గంలో వైయస్సార్ సీపీ పార్టీ బలోపేతంపై మాజీ సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీపీ నాయకులు మధుసూదన్ రెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలను విడుదల చేయాలి

**- పిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బీసీ, ఎస్సి, ఎస్టీ మైనారిటీ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వసతి గృహాలు 2,733 దాకా ఉన్నాయి. వీటిలో 3,13,695 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు పూర్తి కావస్తున్న వీరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన మెస్, కాస్మోటిక్ చ్చార్జీలు నేటి వరకు విడుదల కాలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుంతున్న నేపథ్యంలో నెల,నెల ప్రభుత్వం నుంచి రావాల్సిన మెస్ బిల్లులు విడుదల కాకపోవడంతో ప్రతి నెలా అప్పులు చేసి హాస్టల్స్ నిర్వహించడం వార్డెన్లకు భారంగా మారుతొందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గత విద్యా సంవత్సరం మూడు నెలల వరకు కొన్ని హాస్టల్స్ కు బిల్లులు విడుదల కాలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం చలికాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో హాస్టల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి బెడ్ షీట్లు, మూడు జతల యూనిఫాము, ప్లేట్లు, పెట్టెలు, బకెట్లు, మగ్గులు కూడా అందించాలని, హాస్టల్ ల నిర్వహణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పక్క రాష్ట్రం తెలంగాణలో లాగా ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు 2500 మెస్ చార్జీలు పెంచి గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లులను వెంటనే విడుదల చేసి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు అప్పుల బాధల నుండి ఉపశమనం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తరుణ్, మహేష్, ప్రసాద్, మారుతి , రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సెక్యూరిటీ గార్డ్ పై దాడి. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని బూదిలి వద్ద ఉన్న గ్యాడిల్స్ పరిశ్రమలో విధుల నిర్వహణలో ఉన్న మహిళా సెక్యూరిటీ గార్డు పని చేస్తున్న రాజేశ్వరి పై అదే పరిశ్రమల సూపర్వైజర్ గా పని చేస్తున్న త్రివేదిలాల్ శనివారం ఉదయం దాడికి పాల్పడి సంఘటన చోటు చేస్తుకొంది. ఈ సంఘటనలో ఆమె చేతులు, మెడ, భుజాలపై రక్త గాయాలు విషయం తెలుసుకునీ బాధితురాలిని కార్మిక సంఘ నాయకురాలు స్వర్ణ లత పరామర్శించారు. అలాగే వ్యవసాయ కార్మిక సంఘం మరియు సిఐటియు నాయకుడు, కొండా వెంకటేశులు దృష్టికి తెలపడంతో బాధితురాలితో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఫిర్యాదు చేసి జరిగిన సంఘటన మీద సిఐ కి ఫోన్‌లో జరిగిన సంఘటనపై చర్యలు తీసుకోవాలని కోరారు. సీఐ బోయ శేఖర్ స్పందిస్తూ ఖచ్చితంగా విచారించి మహిళా బాధితురాలికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం బాధితురాలితో కలిసి పరిశ్రమ వద్దకు చేరుకొని త్రివేదిలాల్ మహిళల పట్ల ప్రవర్తిస్తున్న తీరు ఈరోజు మహిళా కార్మికులపై జరిపిన దాడి పూర్తి విషయాలు హెచ్ ఆర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేశారు. వారు కూడా మాట్లాడుతూ పరిశ్రమ క్రమశిక్షణ నిబంధనలు ప్రకారం తప్పు చేసిన వారి మీద ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రాజేశ్వరి మీద జరిగిన దాడికి పాల్పడిన త్రివేదిలాల్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని ఉద్యోగం నుండి తొలగించి మహిళలకు రక్షణ కల్పించాలని లేనిపక్షంలో జరిగిన సంఘటన వివరాలను కార్మికుల అందరికీ వివరించి ఇలాంటి సంఘటనలో మరల పరిశ్రమలో ఇలాంటి సంఘటనలు జరగకుండా కార్మికులను సంఘటితం చేసి నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని పరిశ్రమ యాజమాన్యాన్ని హెచ్చరించారు.

### గ్రంథాలయ

# ఉద్యమకారుల సేవలు మరువలేనివి

**- గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు మరువలేనివని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన గ్రంథాలయ శాఖలో ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాన్ని వారు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మూడవరోజు గ్రంథాలయ వారోత్సవాల ఉద్యమకారుల చిత్రపటానికి శంకర్ రెడ్డి, అంజలి సౌభాగ్యవతి, సిబ్బంది, పాఠకులు పూలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయ అభివృద్ధి కోసం అయ్యంకి వెంకట రమణయ్య, డాక్టర్ ఎస్సార్ రంగనాథ్, పాతూరి నాగభూషణం మొదలగువారు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధి వల్లనే స్వాతంత్ర ఉద్యమం సమగ్రంగా ముందుకు తీసుకుపోవడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ప్రాముఖ్యత అన్న అంశంపై వ్యాసరచన పోటీలను గ్రంథాలయంలో వివిధ పాఠశాలల నుంచి 50 మందికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ శ్రీనివాసులు గ్రంథాలయ సిబ్బంది శివమ్మ, రమణ నాయక్, గంగాధర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

### మహిళపై అసభ్యంగా

# ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మహిళపై అసభ్యంగా ప్రవర్తిస్తూ వేధిస్తుండడంతో బాధితులని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బోయ శేఖర్ తెలిపారు. గోరంట్ల పట్టణంలోని నాలుగో వార్డులో కాపురం ఉంటున్న రాజేశ్వరి అను మహిళ మండలంలోని బూదిలి వద్ద గల శ్యాడల్స్ ఇంటర్ నేషనల్ ఆటో మోటివ్ ఏవియేషన్ ఇంటీరియర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తుంది. అయితే పెడబల్లి తాండాకు చెందిన గౌతం త్రివేద్ లాల్ నాయక్ మన వ్యక్తి సెక్యూరిటీ సూపర్వైజర్ గా పనిచేస్తున్నాడని గత ఆరు నెలలుగా ఆమెను వేధిస్తున్నాడని, శనివారం ఉదయం బండిలో ఎక్కాలని అసభ్యంగా ప్రవర్తించడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### శంకరనారాయణ

# గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడం మానుకో!!

**-మీ పర్యటనను అడ్డుకుంటాం**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి శంకర్‌నారాయణ గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడం మానుకోవాలని మండల వైకాపా నాయకులు ఆయనను హెచ్చరించారు. స్థానిక వైఎస్సార్‌సిపి కార్యాలయంలో మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వైసిపి నాయకులు గంపల వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి శంకర్‌నారాయణ నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలను ప్రొత్సహించి పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని ఆయనను విమర్శించారు. ఆయన మంత్రిగా ఉండగా నియోజకవర్గ వ్యాప్తంగా సొంత కార్యకర్తలపైనే 102కేసులను అక్రమంగా పెట్టించిన ఘనత ఆయనకే చెందుతుందని, ఒకే సామాన్య వర్గంపైనే 45కేసులను నమోదు చేయించి హింసించారన్నారు. నీవు మండలంలో పర్యటిస్తే అడ్డుకుంటామని, దేనికైనా సిద్ధం అని ఆయన హెచ్చరించారు. అధిష్టానం ఎవ్వరికి ఇంచర్జా పట్టం కడుతుందో వారికే పని చేస్తామని గతంలో 10సంవత్సరాలు నీకు పని చేయడం జరిగిందని, ఇంచార్జ్ అనుమతి లేకుండా మండలంలో పర్యటించడం సరైంది కాదని ఉప సర్పంచ్ రాజారెడ్డి అన్నారు. అనంతరం మండల కన్వీనర్ మాట్లాడుతూ నీవు మండలంలో పర్యటించాలంటే ముందుగా మండల కన్వీనర్‌కు సమాచారం ఇవ్వడంతో పాటు ఇంచార్జ్ ఉషశ్రీ అనుమతి కూడా తీసుకోవాలని, లేకపోతే నిన్ను మండలంలో కాలు పెట్టనివ్వమని ఆయన అన్నారు. నేటికైనా గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలికి, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామాంజినేయులు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు, మాజీ ఎంపిటిసి గంగిరెడ్డి, అంగడి నారాయణరెడ్డి, జయచంద్రారెడ్డితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



### మాజీ మంత్రి

# శంకర నారాయణను అడ్డుకుంటే..

**మాజీ మంత్రి ఉషశ్రీని అడ్డుకుంటాం : ఉప సర్పంచ్ బుల్లెట్ బాబు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గోరంట్ల పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఉషశ్రీ వర్గం నాయకులు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాజీ మంత్రి మాల గుండ్ల శంకర్ నారాయణ పైన వారి వర్గం పైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన వానవోలు ఉపసర్పంచ్ బుల్లెట్ బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మాజీ మంత్రి శంకర్ నారాయణ దగ్గర పని చేశాను మరియు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఎలక్షన్ లో చురుగ్గా పాల్గొన్నాను, నా మీద గోరంట్ల పోలీస్స్టేషన్లో కేసు నమోదు అయిందన్న విషయం తెలుసుకొని మాజీ మంత్రి శంకర్ నారాయణ పెనుగొండ సోమందేపల్లి ఎంపీపీ లు మరియు గోరంట్ల వైసిపి నాయకులతో కలిసి వచ్చి గోరంట్ల పోలీస్ స్టేషన్ కి సిఐ బోయ శేఖర్ తో చర్చించి నాకు బెయిల్ ఇప్పించడం జరిగింది. నేను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను కాబట్టి శంకర్ నారాయణ వచ్చి బెయిల్ ఇప్పించాడు అది మీకు తప్పు అనిపిస్తుందా ఉషమ్మ కోసం పార్టీలో పని చేసాము ఉషశ్రీ వచ్చి మాతో పరామర్శించొచ్చు కదా ఎందుకు రాలేకపోయారు, శంకర్ నారాన్ని అడ్డుకుంటాం అనడం సిగ్గుచేటు, మీరు మాజీ మంత్రి శంకర్ నారాయణ అడ్డుకుంటే మేము కూడా మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ని అడ్డుకుంటామని బుల్లెట్ బాబు హెచ్చరించారు.

# కరువు భత్యం, మధ్యంతర భృతి మాటేమిటి : ఎస్టియు



**కదిరి, మేజర్ న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన డిఏలు, 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఎస్టి యు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. కదిరి మండలంలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగుఅందరికీ పెండింగ్లో ఉన్న డి ఏ లను, ఐఆర్ ను ప్రకటించాలని, అలాగే గత ప్రభుత్వం నియమించిన 12వ పిఆర్సి కమిషన్ రాజీనామా చేసినందున వెంటనే పిఆర్సి కమిషన్ నియమించి, నిర్ణీత కాలపరిమితి లోపు నివేదిక తెప్పించుకుని, వీలైనంత త్వరగా 12వ పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల సూచికకు అనుగుణం గా డిఎలను, పి ఆర్ సి ని ప్రకటించి ఉద్యోగులకు ఉప శమనం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. గత కొన్ని దశాబ్దా లుగా కొత్త పిఆర్సి అమలుకు కొంత సమయం తీసుకుంటున్నందున, ఈ లోపు ఉద్యోగులకు మధ్యంతర భృతి (ఐ.ఆర్) ని ప్రకటించే ఆనవాయితీ ఉందని, వాస్తవానికి 12వ పిఆర్సి జూలై 2023 నుండి అమలు చేయాలని, కానీ ఇంతవరకు అమలు కాలేదని తెలిపారు. దసరా, దీపావళి కానుకగా డిఎ, పిఆర్ సి ప్రకటన ఉంటుం దని ఆశించిన ఉద్యోగులకు నిరాశే మిగిలిందని తెలిపారు. ఎస్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జవహర్ మాట్లాడుతూ అపార్ ఐడీలు సృష్టించమని ఉపాధ్యాయులపై ఒత్తిడికి చేయడం ఆపాలని, ఉపాధ్యాయులకు నిర్వహి స్తున్న రెసిడెన్షియల్ ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణా తరగతులను మండల స్థాయిలో నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహిం చాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న పీఎఫ్, డి ఎ, ఏపీజిఎల్ఐ, ఆర్జిత సెలవుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు 62 సంవత్సరాల పదవి విరమణ వయసు పెంచి రెగ్యులర్ ప్రాతిపదికన నియామకం చేపట్టాలని, కేజీబీవీ టీచర్లకు ఎంటిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నాయకులు వీర మహేశ్వర, అశోక్ కుమార్, రామచంద్రారెడ్డి, షాజహాన్, వేణుగోపాల్ రెడ్డి, రామాంజనేయులు, సూర్యనారాయణ రెడ్డి, సుబ్బారెడ్డి, బాల నరసింహం, శంకర్ రెడ్డి, రెడ్డప్ప, రమణ నాయక్, రాజు , నీలకంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల స్ఫూర్తి చిరస్మరణీయం..



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం రోజున తాడిమర్రి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారులైన శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య, డా. శ్రీ ఎస్.ఆర్.రంగనాథన్, పాతూరూ నాగభూషణం, మొదలగువారి సేవలను స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక కె. జి. బి. వి. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వాణిశ్రీ గారు మొదటగా గ్రంథాలయ ఉద్యమకారుల చిత్రపటలకు పూలమాల వేసి నివాళ్ళు అర్పించడమైనది. అనంతరం మేడం గారు మాట్లాడుతూ ప్రజలను చైతన్య పరచడానికి ఈ గ్రంథాలయ ఉద్యమం ఏర్పాటు అయినదని తెలియజేసశారు. గ్రంథాలయాధికారి శ్రీ డి. శీనా నాయక్ గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమమం సమగ్రంగా ముందుకు తీసుకుపోవడానికి గ్రంథాలయాలు ముఖ్య పాత్ర పోషించాయి అని. గ్రంథాలయాలు పుస్తక భాండాగారాలు అని తెలియజేసారు. ఈ 57వ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది అని తెలియజేసారు. ఈ కార్యక్రంలో గ్రంథాలయాధికారి, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏఐడిఎస్ఓ పోస్టర్ల ఆవిష్కరణ




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జాతీయ విద్యా విధానం-2020 కి వ్యతిరేకంగా, ప్రభుత్వ విద్యను, సంస్కృతిని, మానవత్వాన్ని కాపాడేందుకై ఏఐడిఎస్ఓ ఆధ్వర్యంలో నవంబర్ 27-29 తేదీల్లో ఢిల్లీలో జరుగుతున్న 10వ అఖిల భారత విద్యార్థుల మహాసభలను జయప్రదం చేయాలని, విజయవాడ రాష్ట్ర కార్యాలయం నందు పోస్టర్లను రాష్ట్ర నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏ ఐ డి ఎస్ ఓ రాష్ట్ర కార్యదర్శి ఈ. మహేష్ మాట్లాడుతూ - భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 77 సంవత్సరాలు గడిచాయి కానీ ఇప్పటికీ అనేక మంది విద్యార్థులు విద్యను పొందలేక పోతున్నారని, పేద ప్రజలు ఆకలి మరియు దారిద్ర్యంతో బాధపడుతూ వీధుల్లో జీవిస్తున్నారని, అనేక మంది విద్యార్థులు బాల కార్మికులుగా పని చేస్తున్నారని, ఈ విధంగా దేశం అనేక సామాజిక సమస్యలతో బాధపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు...

ప్రజా వ్యతిరేక జాతీయ విద్యావిధానం - 2020కు వ్యతిరేకంగా ఏఐడిఎస్ఓ దేశవ్యాప్తంగా ప్రచారం చేపడుతూ, ప్రభుత్వ విద్యను కాపాడటానికై ఏఐడిఎస్ఓ చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజల నుంచి భారీ స్పందన వచ్చిందని, దీనితో పాటు వివిధ రాష్ట్రాలలో 2020 అమలుకు వ్యతిరేకంగా ఏఐడిఎస్ఓ ఉద్యమాలు చేపట్టిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా క్షేత్రస్థాయిలోని పరిస్థితులను గమనించకుండా, 3,4,5 తరగతులను హైస్కూల్ కు తరలించడం, నాలుగేళ్ల డిగ్రీని ప్రవేశపెట్టడం, సింగిల్ మేజర్ సబ్జెక్టు విధానాన్ని తీసుకొని రావడం అప్రజాస్వామికమని, ఇది మొత్తం ఉన్నత విద్య యొక్క మౌలిక సూత్రాలను దెబ్బతీసేలా ఉందని, వీటికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టిందని తెలిపారు. కర్ణాటకలో ఏఐడిఎస్ఓ నడిపిన ఉద్యమ ఒత్తిడి వల్ల 2020ను ఉపసంహరించారని గుర్తు చేశారు. విద్య వ్యాపారీకరణ-కాషాయికరణ-కేంద్రీకరణ యొక్క నమూనా అయిన 2020 దేశంలో ఏ మూలన అమలుకాకుండా ఒక సంఘటిత విద్యార్థి ఉద్యమం నిర్మించడం ప్రస్తుతం మన ముందున్న అతిపెద్ద సవాలని, సమాజంలో పడిపోయిన సాంస్కృతిక స్థాయి మరియు మహిళలపై పెరుగుతున్న నేరాలకు వ్యతిరేకంగా సాంస్కృతిక ఉద్యమం ప్రారంభించాలని, ప్రభుత్వ విద్యను కాపాడటం, మానవత్వం మరియు సంస్కృతిని పరిరక్షించడం, మంచి సమాజాన్ని నిర్మించడం అనే గొప్ప ఉద్దాతమైన బాధ్యత నేడు మనపై ఉందని గుర్తు చేశారు. ఈ చారిత్రక ఆవశ్యకత సందర్భంగా విద్యార్థుల పోరాటాలను మరింత బలపరచడానికి AIDSO10వ అఖిల భారత విద్యార్థుల మహాసభలు నవంబర్ 27, 28, 29న దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్నాయని అన్నారు... ఈ మహాసభలో దేశంలోని ప్రముఖులు, విద్యవేత్తలు చారిత్రకారులు, కాలమిస్టులు పాత్రికేయులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారని అన్నారు... వక్తలుగా రొమిలా థాఫర్, రామ్ పునియాని, ప్రొఫెసర్ జవహర్ నేసన్ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు... ఈ కార్యక్రమంలో AIDSO రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. శివ ప్రసాద్, హెచ్. మల్లేష్, నవీన్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.



## కౌలు రైతుల అవగాహన సమావేశం

గార్లదిన్నె మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని స్థానిక రైతు భరోసా కేంద్రం నందు కౌలు రైతుల అవగాహన సమావేశం నిర్వహించారు. వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మరియు వ్యవసాయ సహాయ సంచాలకులు రవి , మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ మరియు ఎల్డిఎం నరసిమ్ రావు మరియుకెనరా బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతు కౌలు రైతులకు కౌలుకు తీసుకొని చేస్తున్న ప్రతి కౌలు రైతు కార్డు తీసుకుంటే అతనికి బ్యాంక్ నుండి ఋణాలు ఇస్తారు, అలాగే ఋణం తీసుకొని పంట కాలం అయిన తర్వాత బ్యాంకు చెల్లించాలి. ఇలా సరియైన సమయం లో ఋణం అప్పు చెల్లించిన యెడల మళ్ళీ మనం 11 నెలలు అయిన తర్వాత కౌలు కార్డు రెన్యువల్ చేసుకుంటే తర్వాత పెట్టే పంటను బట్టి బ్యాంక్ లో ఋణాలు ఇస్తారు అని తెలియజేసారు. వ్యవసాయ సహాయ సంచాలకులు రవి కౌలు రైతుల బ్యాంక్ ఋణాలు గురించి తెలియజేశారు. అనంతరం ఏవో సోమశేఖర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం ఇప్పటి వరకు సాగు చేసిన పంటల గురించి అడిగి తెలుసుకున్నారు మరియు రబీ సీజన్లో పండించే పంటలైన పప్పు శనగ, వరి, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ %ద% టొమాటో పంటలకు రైతులే ఇన్సూరెన్స్ భీమా కట్టవలెను అ నీ ఆయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి రత్నకుమార్, మరియు హెచ్ ఈ ఓ శ్రీ.రామాంజినేయులు , ఏ ఈ ఓ స్రవంతి , వీహెచ్ఏలు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప భక్తులకు అన్నదానం..



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో శనివారం ముస్లిం సోదరుడు టైలర్ నిజాం సహకారంతో అయ్యప్ప మా లధారణ భక్తులకు అన్నదానం కార్యక్రమం ప్రారంభించారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. ప్రతి యేటా నవంబర్ 16న శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధిలో పూజలు సందర్భంగా మండలం లో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో ముస్లిం సోదరుడు టైలర్ నిజాం సహకారంతో అయ్యప్ప మాల ధారణ భక్తులకు అన్నదానం సౌకర్యం కల్పిస్తున్నారని చెప్పారు. స్వామివారికి పూజా సామాగ్రి అందజేత మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి ఆలయానికి 41 రోజులకు (మండల కాలానికి) సరిపడ్డ పూజా సామాగ్రి ముస్లిం సోదరుడు టైలర్ నిజాం ఆధ్వ ర్యంలో తహశీల్దార్ అనంతాచారి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ చేతుల మీదుగా అందించి నట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు. ముస్లిం సోదరుడు టైలర్ నిజాం గత 13 ఏళ్ళుగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి దేవస్థానానికి పూజా సామాగ్రి అందించడమే కాకుండా అన్నదానం సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సొసైటీ అధ్యక్షులు పిట్టా ప్రభాకర్ రెడ్డి, మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి, భక్త మండలి నాగేశయ్య టైలర్ నిజాం సేవా గుణాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు ఆటో శీను,ట్రాన్స్ కో రవి,బాబు రెడ్డి, ప్రసాద్,కర్ల సుమంత్,సీసీ కెమెరా శంకర్,హొటల్ కిష్ట తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం రాలేదని బాధతో యువకుడు ఆత్మహత్య



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర పరిధిలోని సోమలదొడ్డి సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ వద్ద చెట్టుకు ఉరేసు కుని సింగనమల నియోజకవర్గం లోని గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామానికి చెందిన యోగేంద్ర నాథ్ రెడ్డి (28) అనే యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. మర్తాడు గ్రామానికి చెందిన యువకుడు బిటెక్ పూర్తి చేసి ఉద్యోగ ప్రయత్నాల కోసం బెంగళూరులో ఉన్నాడు. తన స్నేహితుడి వివాహం కోసం అనంతకు వచ్చాడు. వివాహానికి వెళ్తున్నాడని చెప్పి శుక్రవారం ఇంటి నుంచి వెళ్ళాడు. శనివారం ఉదయం రైల్వే ట్రాక్ సమీపంలో గుర్తు తెలియని యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికులు గమనించి రూరల్ పోలీసులకు సమాచారాన్ని అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు మృతి చెందిన యువకుడు మర్తాడు గ్రామానికి చెందిన యోగేంద్ర నాథ్ రెడ్డి గా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




## పీస్ రేట్ అమలు కావాలని అనంతపురం ఎస్ఈకి వినతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : విద్యుత్ శాఖ స్టోర్లో పనిచేసే వర్కర్లు లోడింగ్ అన్లోడింగ్ పని పై ఆధారపడి గత 13 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు ప్రస్తుతం ఎస్ఎస్ఆర్ రేట్లు అమలు చేయాలని టెండర్ వేసిన కాంట్రాక్టర్ ను కోరగా 12 వేల రూపాయలు మాత్రమే అమలు చేస్తానని పాత వారందరినీ తొలగించి కొత్తవారిని నియమించుకుంటామని కాంట్రాక్టర్ మొండిగా వ్యవహరిస్తున్నారు. ఎస్ ఎస్ ఆర్ ప్రకారం పీస్ రేట్లు అమలు కానీ ఎడల సోమవారం నుండి నిరసన కార్యక్రమాలు చేపడతామని ఎస్ ఈ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఎస్ ఈ స్పందిస్తూ సమస్యను పరిష్కారం చేస్తాను. నా దృష్టిలో ఆలోచి స్తాను కాంట్రాక్టర్తో మాట్లాడుతానని తెలియజేయడం జరిగింది. లేని యెడల సోమవారం నుండి మా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.వెంకటనారాయణ, ఏటీ ఎం నాగరాజు, స్టోర్ వర్కర్స్. గంగాధర్, హాజీవలి షామీర్ భాష తదితరులు పాల్గొనడం జరిగింది

## పుట్టపర్తి సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి అనుమానాస్పద మృతి

### – మృతి పట్ల నిష్పక్షపాతంగా విచారణ జరపాలి : సిపిఎం



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి లోని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ విద్యార్థి ప్రేమ్ సాయి మృతి ఘటనకు సంబంధించి అనేక అనుమానాలు ఉన్నాయని పోలీసులు కేసు నమోదు చేసి నిస్పక్షపాతంగా విచారణ జరిపించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. పుట్టపర్తిలో సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలను సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ప్రేమ్ సాయి పై ర్యాగింగ్ కు పాల్పడడం భౌతిక దాడి చేయడం వల్లనే మృతి చెందినట్లు తెలుస్తోందన్నారు. ఈ ఘటనపై ఇంతవరకు పోలీసులు కేసు నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలన్నారు.

### స్థానికుడే కాని నాయకుడు కాదు..

## పార్టీని నాశనం చేసింది ఎంహెచ్ ఇనాయతుల్లానే

### లేపాక్షి కాంగ్రెస్ నాయకుల మండిపాటు



లేపాక్షి, మేజర్ న్యూస్ : స్థానికంగా వుంటు పార్టీని అభివృద్ది చేస్తానని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వద్ద మాయ మాటలు చెప్పి 2024లో ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకున్న ఎంహెచ్ ఇనాయితుల్లా స్థానికుడు కావొచ్చ మో గాని, పార్టి అభివృద్ధిలో ఏమాత్రం నాయకుడు కాదని లేపాక్షి కాంగ్రెస్ పార్టి పట్టణ అధ్యక్షులు పటాన్ సదురుద్దీన్ ఖాన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం మద్యాహ్నం స్థానిక ఆర్టీసి బస్టాండు నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం ఆయన మాట్లాడుతు పార్టీ సీనియర్ నాయకులను ఆగౌరవ పరచడం, కార్యకర్తలను చిన్నచూపు చూడడం తప్ప పనిచేత గాని మనిషికి పార్టి డిసిసి పదవి కట్టబెట్టడడం మంచిది కాదన్నారు. కుటుంబ రాజకీయాలు చేస్తు ఇంటికే పరిమితమై స్వంత వ్యాపారాలు చేసే వ్యక్తికి ఎలా పదవులు నిప్పులు చెరిగారు. సమస్యపైఇనాయితుల్లా దగ్గరికి వెళ్లితే ధూమపాన వాసనే కాని సమస్య పరిష్కారిం దొరకలేదన్నారు. మహిళలని చూడుకుండా కనీస గౌరవం మాట్లాడక పోవడంతో సీనియర్ కార్యకర్తలు దూరమయ్యారు. ఇప్పటికైన పార్టీ అధ్యక్షురాలు షర్మిల పార్టీని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి, బాబా, బాబు, వసీం, జబివుల్లా, రామప్ప పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పుట్టపర్తి ఇన్చార్జ్‌గా మధుసూదన్ రెడ్డి నియామకం



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ గా దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇన్చార్జిగా నియమించినందుకు షర్మిలకు కృతజ్ఞతలు తెలిపారు. నాకు ఈ హెూదా రావడానికి సహకరించిన పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## విద్యార్థి మృతి ఘటనలో నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలి



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి మండల పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న విద్యార్థి ప్రేమ సాయి మృతి ఘటనలో నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ డిమాండ్ చేశారు. ఈనెల 13వ తేదీ హిందూపురం కు చెందిన విద్యార్థి ప్రేమ సాయిపై సహచర విద్యార్థులు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన విద్యార్థి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి హిందూపురంలో మృతి చెందాడు. విద్యార్థి ప్రేమ సాయి మృతి ఘటనకు సంబంధించి అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ జరపాలని శనివారం సాయంత్రం ఇంజనీరింగ్ కళాశాల ఎదుట సిపిఎం నాయకులు ఆందోళన నిర్వహించారు. కళాశాలలో జరిగిన ర్యాగింగ్ కు విద్యార్థి బలి అయ్యాడని, ఈ ఘటనపై పుట్టపర్తిలో పోలీసులు ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడం విచారకరం అన్నారు. విద్యార్థి మృతికి కళాశాల యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. తక్షణమే పోలీసులు కేసు నమోదు చేసి నిష్పక్షపాతంగా విచారణ జరపాలని లేనిపక్షంలో విద్యార్థి సంఘాలను కలుపుకొని కళాశాల ఎదుట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై పుట్టపర్తి అర్బన్ సీఐ సునీత మాట్లాడుతూ బాధితుల నుంచి ఇంతవరకు తనకు ఫిర్యాదు అందలేదని ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రేమ సాయి మృతదేహంతో బాధిత బంధువులు, విద్యార్థి సంఘాలు కళాశాల వద్ద ఆందోళనకు వస్తాయన్న సమాచారంతో పోలీసులు కళాశాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

## శ్రీ బాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలి

### – రాయలసీమ హక్కులను కాపాడాలి – జలసాధన సమితి డిమాండ్




**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని ఇందిరా పార్క్ కల్లూరు సుబ్బారావు విగ్రహం వద్ద శ్రీ బాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలని జలసాధన సమితి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాయలసీమ హక్కుల కోసం ఆనాడు జరిగిన శ్రీబాగ్ వడంబడికలో హిందూపురం వాసి కల్లూరు సుబ్బారావు సంతకం చేసిన వారిలో ఒకరు. ఆనాడు జరిగిన శ్రీబాగ్ వడంబడికలో కోస్తా తో సమానంగా తుంగభద్ర కృష్ణా జలాలను, రాయలసీమకు అందిస్తామని, హైకోర్టు రాజధాని ఏది కావాలంటే అది రాయలసీమలో నెల కోల్పాలని, కోస్తా తో సమానంగా శాసన సభ్యులను రాయలసీమలో నియమించాలని ఒప్పందం జరిగింది. ఈ మూడు ఒప్పందాలలో ఏ ఒప్పందం కూడా ఇంతవరకు అమలు జరగలేదు. కృష్ణా జలాలు కోస్తా ప్రాంతానికి 60 -70 శాతం నీటి వసతి కలిగి ఉండగా రాయలసీమలో కేవలము 15- 16% భూభాగానికి మాత్రమే కృష్ణా జలాలు అందుతున్నాయి. అందులో తీవ్రమైన కరువు ప్రాంతమైన ఉమ్మడి అనంతపురం జిల్లాకు మూడు శాతం మాత్రమే నదీ జలాలు అందుతున్నాయి. తీవ్రమైన వర్షాభావ పరిస్థితి వల్ల ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతుల ఆత్మహత్యలు వలసలు పెరిగిపోయి వ్యవసాయం నిర్వీర్యం అయిపోయిందని, ఉమ్మడి అనంతపురం జిల్లా ఎడారిగా మారబోతున్నదని, ఈ పరిస్థితుల్లో హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను తరలించి ఉమ్మడి అనంతపురం జిల్లాలో మూడు లక్షల 45 వేల కొత్త ఆయకట్టుకు నీ అందించాలని, ఇప్పుడు ఉన్న హంద్రీనీవా కాలు సామర్థ్యం అందుకు తగిన విధంగా లేదని కావున హంద్రీనీవా కాలువ సామర్థ్యాన్ని 10,000 క్యూ లకు పెంచాలని, అలాగే మడకశిర బ్రాంచ్ కెనాల్ సామర్థ్యాన్ని పెంచాలని, దీనిద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలో హంద్రీనీవా మెయిన్ కాలువ నుండి పిల్ల కాలువల ద్వారా మూడు లక్షల 45 వేల ఎకరాలకొత్త ఆయకట్టుకు నీరు ఇవ్వాలని జల సమితి డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో జలసాధన సమితి అధ్యక్షులు, వెంకటరామిరెడ్డి, ఓపిడిఆర్ శ్రీనివాసులు, రచయిత సడ్లపల్లి చిదంబరెడ్డి, జలసాధన సమితి నాయకులు అమ్మానుల్లా, జమీల్ చైతన్య తిప్పేస్వామి కార్మిక నాయకుడు రవి, దాసరి హరి ,పర్యావరణ వేత్త భాస్కర్ రెడ్డి, పెన్షనర్ అసోసియేషన్ సెక్రటరీ లోకేష్, రిటైర్డ్ ప్రిన్సిపల్ ఓబుల్ రెడ్డి, గంగిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు ఓబులేష్ , చైతన్య సంస్థ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

### యూనిట్ 15 అపెరల్స్ ఫ్యాక్టరీ, మైక్రామ్ సిఎంసి ఫ్యాక్టరీని సందర్శించిన

## జిల్లా పరిషత్ పులమతి ఉన్నత పాఠశాల విద్యార్థులు




**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి మండలం పులిమితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చదువుతున్నటువంటి తొమ్మిదవ మరియు 10వ తరగతి విద్యార్థులు వృత్తి విద్యలో భాగంగా తూముకుంటలో గల యూనిట్ 15 అప్పరల్స్ ఫ్యాక్టరీ , మైక్రామ్ సిఎంసి ఫ్యాక్టరీని సందర్శించడం జరిగింది. సందర్శనలో రిటైల్ ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ కి సంబంధించినటువంటి విషయాలను తెలుసుకోవడం లో భాగంగా విద్యార్థులు మ్యానుఫ్యాక్చరింగ్ అయ్యే విధానాన్ని గురించి తెలుసుకోవడం జరిగింది. రా మెటీరియల్ అయినటువంటి ఐరన్ ఏ విధంగా వస్తువుగా తయారవుతుంది అనేటువంటి విధానం దాన్ని ఏ విధంగా కంపెనీస్ కి పంపడం జరుగుతుంది అనేటువంటి విధానాన్ని తెలుసుకోవడం జరిగింది. అంతేకాకుండా ఫ్యాబ్రిక్ రూపంలో ఉన్నటువంటి దుస్తులు ఏ విధంగా షర్టుగా తయారవు తాయి అనేటువంటి దశలన్నీ కూడా ఫ్యాక్టరీలో తెలుసుకోవడం జరిగింది అంటే ఫ్యాబ్రిక్ రూపం నుండి పీసులు తయారు కావడం ఆ తర్వాత వాటిని స్టిచ్చింగ్ చేయడం ప్యాక్ చేయడం ఆ తర్వాత ఇతర కంపెనీలకి ఎలా పంపాలి రిటైల్లో ఎలా అమ్మాలి అనేటువంటి విధానాన్ని కూడా విద్యార్థులు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవీ సుబ్బారావు, పీడీరామాంజనేయులు, టీచర్లు, కెజియ నాగరత్న, అనిత, అశ్వర్థ నారాయణ, మెర్సీ రాణి, పఠాన్ బాబాద్దీన్ ఖాన్, దిలీప్ కుమార్, తదితర ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



# పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలను విడుదల చేయాలి

## – పిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఎస్సి,బీసీ ఎస్టీ మైనారిటీ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పుట్టపర్తి పట్టణంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వసతు గృహాలు 2733 ఉన్నాయి. వీటిలో మూడు లక్షల 13,695 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు పూర్తి కావస్తున్న వీరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన మెస్ చ్చార్జీలు నేటి వరకు విడుదల కాలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుంతున్న నేపథ్యంలో, నెల నెల ప్రభుత్వం నుంచి రావాల్సిన మెస్ బిల్లులు విడుదల కాకపోవడంతో ప్రతి నెలా అప్పులు చేసి హాస్టల్స్ నిర్వహించడం వార్డెన్లకు భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గత విద్యా సంవత్సరం మూడు నెలల వరకు కొన్ని హాస్టల్స్ కు బిల్లులు విడుదల కాలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం చలికాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో హాస్టల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి బెడ్ సీట్లు, మూడు జతల యూనిఫాము, ప్లేట్లు పెట్టెలు, బకెట్లో మగ్గులు కూడా అందించాలని, హాస్టల్ ల నిర్వహణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పక్కా రాష్ట్రం తెలంగాణలో లాగా ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు 2500 మిస్ చార్జీలు పెంచి గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లు వెంటనే విడుదల చేసి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు అప్పుల బాధలనుండి ఉపశమనం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు కార్తీక్, విష్ణువర్ధన్, మనోజ్ కుమార్, తేజ పాల్గొన్నారు.

# బీటెక్ విద్యార్థి ప్రేమసాయి అనుమానాస్పద మృతి?

## – సాంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలను సీజ్ చేయాలి – ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి డిమాండ్





**హిందూపురం మేజర్ న్యూస్:–** పుట్టపర్తిలోని కళాశాలలో హిందూపురం కు చెందిన ప్రేమ్ సాయి రెండో సంవత్సరం బీటెక్ చదువుతున్నాడు. రెండు రోజుల క్రితం కళాశాల ఆవరణంలో ప్రేమ్ సాయిని సహచర విద్యార్థులు దాడి చేసి కొట్టినట్లు సమాచారం. దాడిలో విద్యార్థి ప్రేమ్ సాయి చెవిలో రక్తస్రావం జరిగింది. సమాచారం తెలుసుకున్న బాధిత తల్లిదండ్రులు హిందూపురానికి తీసుకొచ్చారు. శుక్రవారం రాత్రి అస్వస్థత గురవడంతో హుటాహుటిన హిందూపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు తల్లిదండ్రులు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించి చికిత్స పొందుతూ మృతి చెందాడు.. తమ కుమారుడి మృతికి కారణం సహచర విద్యార్థులేనంటూ హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు .తల్లిదండ్రులు సమాచారం తెలుసుకున్న విద్యార్థి సంఘం నాయకులు ఆందోళనకు దిగేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకొని వెనక్కి పంపారు. విద్యార్థి ప్రేమ్ సాయి మృతికి కారణమైన సహచర విద్యార్థులను అరెస్టు చేయాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి చావుకు కారణమైన పుట్టపర్తి పట్టణంలో ఉన్న సాంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ సాంస్కృతి ఇంజనీరింగ్ కాలేజీలో సిఎస్సి సెకండియర్ చదువుతున్న విద్యార్థి 13వ తేదీన అదే క్లాసు కు చదువుతున్న విద్యార్థులు రక్తం వచ్చేలా కొట్టినారు ఈ సమాచారాన్ని కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన స్పందించక పోవడమే కాకుండా కనీసం తల్లితండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హాస్టల్లో ఉన్న విద్యార్థికి ఇంటికి పంపించడం జరిగింది కనీసం దెబ్బతిన్న విద్యార్థికి హాస్పిటల్ కూడా పంపించకుండా విద్యార్థి పట్ల అతి కిరాతకంగా వ్యవహరించడం వల్లనే ఈ విద్యార్థి చనిపోవడానికి ప్రధానమైన కారణంగా ఉందన్నారు. కావున అధికారులు స్పందించి కళాశాల యాజమాన్యం పైన కేసు నమోదు చేయాలని అదేవిధంగా విద్యార్థి చావుకు కారణమైన కళాశాలను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం తరపున డిమాండ్ చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, హుస్సేన్, నందీష్ ,శశి, సాయిబాబా, తరుణ్, అరవింద్, విగ్నేష్, ఎంఎస్ఎఫ్ నాయకులు ఆదర్శ్ ,నవీన్, పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## – అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ – అంధుల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



**పరిగి మేజర్వి న్యూస్ :** తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. శనివారం పరిగి మండల పరిధిలోని కొడిగెనహళ్లి అంధుల ఆశ్రమ పాఠశాలలో లోక్ అదాలత్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్య నిపుణులు శివకుమార్ స్వామి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం అదనపు జిల్లా జడ్జి మాట్లాడుతూ, సాధారణంగా దివ్యాంగు లకు సకలాంగుల కంటే తెలివితేటలు అధికంగా ఉంటాయ న్నారు. చూపు లేకపోయినా చూపు ఉన్న వారి కంటే జ్ఞానం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వైద్యులు పరీక్షించి ఇచ్చిన నివేదికను కలెక్టర్, హైకోర్టు దృష్టికి తీసుకెళ్లి అవసరమైన విద్యార్థులకు కంటి అద్దాలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా త్వరలోనే చెవి, ముక్కు, గొంతు కు సంబంధించి కూడా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. చూపు లేనంత మాత్రాన నిరాశకు గురి కాకుండా ఉన్నత ఆశయంతో ముందుకెళ్లి ప్రయోజకులుగా మారాలన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ విద్యార్థులకు బ్రూస్ట్, పేస్టు, సబ్బులు, బిస్కెట్లు వితరణగా ఇవ్వగా సీనియర్ న్యాయవాది సుదర్శన్ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వెంకటేశ్వరరావు ఏ ఎస్ ఐ లు శ్రీనివాసులు, బాలాజీ, లోక్ అదాలత్ శారద తదితరులు పాల్గొన్నారు.



# మందకృష్ణకు ఘన స్వాగతం

లేపాక్షి, మేజర్ న్యూస్: ఎస్సి వర్గీకరణ సాధకుడు మందకృష్ణ మాదిగ శనివారం ఉదయం బెంగళూరు విమానాశ్రయం నుంచి బయలుదేరి నేషనల్ హైవే మీదుగా అనంతపురం జిల్లాకు, ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఆమోదించిన తర్వాత మొట్టమొదట సారిగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా లేపాక్షి మండల ములోని ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంఈఎఫ్ నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మొదట బస్టాండ్ ఆవరణంలోని అంబేద్కర్ విగ్రహము దగ్గరకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, బాణసంచా కాల్చి, అనంతరం భారీ కాన్వాయిగా బయలుదేరి వెళ్లారు. తదనంతరం కర్ణాటక సరిహద్దులోని టోల్గేట్ సమీపంలో మంద కృష్ణ మాదిగ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి మండలములోని ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లేపాక్షిలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



లేపాక్షి, మేజర్ న్యూస్ : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా లేపాక్షి శాఖ గ్రంథాలయంలో శనివారం గ్రామ సర్పంచ్ ఆదినారాయణ అధ్యక్షతన స్వాతంత్ర్య సమరయోధుల గాధలు, ప్రముఖుల ప్రసంగాలు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి జయసింహరాజు మాట్లాడుతు స్వాతంత్ర్య ఉద్యమం, గ్రంథాలయ ఉద్యమాల్లో పోరాడిన యోధులు గురించి వివరించారు. అనంతరం విద్యార్థులచే స్వాతంత్ర్య సమరయోధులకు సంబందించిన పుస్తకాలను ఇచ్చి చదివించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యాదర్శి రమేష్, విజయ్, మారుతి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ



యాడికి, మేజర్ న్యూస్ : మండలంలోని ఎరువుల దుకాణాలను తాడిపత్రి సహాయ వ్యవసాయ సంచాలకులు చంగల్ రాయుడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఎరువుల దుకాణాలలో లైసెన్సులు, స్టాకు వివరాలు పరిశీలించారు. ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీల ద్వారా ఎరువుల కొనుగోలు జరుగుతున్నాయా, లేదా అన్నకోణంలో విచారణ చేశారు. కొనుగోలుపై రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని అన్నారు. డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఎరువుల డీలరు రైతులకు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని, విరుద్ధంగా ఎవరైనా డీలర్లు ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాష పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం



కదిరి టౌన్,మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అనంతపురం జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా శనివారం బెంగళూరు నుంచి వస్తుండగా రాష్ట్ర సరిహద్దు లోని బాగేపల్లి వద్ద ఏంజేఎఫ్ నాయకులు ఎల్లం రాజు ఆధ్వర్యం లో ఘన స్వాగతం పలికారు. ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా అనంతపురంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆత్మీయ సభలో పాల్గొనేందుకు వస్తుండగా తన స్వాగతం పలికినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నరసింహులు, బాలయ్య, ఆనంద్, లక్ష్మన్న, ఆంజనే యులు, వెంకటేష్ తో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు, గంగన్న, శ్రీనివాసులు, ఎర్ర దొడ్డప్ప, రమణ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు

### బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించేవారి పై పోలీసుల దాడులు



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా శనివారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. సాయంత్రం వేళ పోలీసులు రోడ్డుపైకి వచ్చి, విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ అక్రమ రవాణాను అరికట్టేందుకు వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. ప్రధాన రహదారులు, హైవేలు ముఖ్యమైన కూడళ్లలో వాహనాలు తనిఖీలు చేస్తూ రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధిస్తూ, ట్రాఫిక్ నియమాల పై అవగాహణ చేపట్టారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలియజేశారు. గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై పోలీసులు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. పాత నేరస్తుల వద్దకు వెళ్లి వారి యొక్క జీవిత పరిస్థితులపై ఆరా తీశారు. మంచి నడవడికతో నడుచుకోవాలని పోలీసు అధికారులు సూచించారు. డ్రోన్ కెమెరాలతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేసేందుకు ప్రత్యేక నిఘా ఉంచారు. ఎటువంటి గొడవలకు వెళ్లకుండా జీవించాలని, కొత్త వ్యక్తులు ఎవరైనా గ్రామాల్లో సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## కార్తీక దీపోత్సవం సందర్భంగా కౌన్సిలర్‌కు ఘన సన్మానం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గల 12వ వార్డు పరిధిలో ఉన్న గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కౌన్సిలర్ రహమత్ బీ ని ఆహ్వానించి దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఆలయానికి అవసరమైనటువంటి మౌలిక సదుపాయాల తమ వంతు కృషి చేస్తానని కౌన్సిలర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బెస్త సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, వార్డు ప్రజలు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డులో ఒక్క రోజే 475మందికి టీడిపి సభ్యత్వం

### - హర్షం వ్యక్తం చేసిన టిడిపి నాయకులు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో హిందూపురం పట్టణ 7వ వార్డు ముక్కడి పేట కౌన్సిలర్ నాసిరభానును మరియు షఫిఉల్ల 475 పైగా టీడీపి సభ్యత్వం తీసుకున్నారని వర్షం వ్యక్తం చేసిన టిడిపి నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అమలుపరచిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని చూసి వార్డు ప్రజలు ఆకర్షితులై విరివిగా టిడిపి సభ్యత్వం పొందుతున్నరన్నారు. వంద రూపాయలకు సభ్యత పొందిన వారికి ఐదు లక్షల వరకు ఇన్సూరెన్స్ ఉంటుందని మంచి బీమా కార్యక్రమంగా ప్రజలు అవగాహన పొంది స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, డిఇ రమేష్ కుమార్, మాజీ మునిసిపల్ చైర్మన్ జెవి అనిల్ కుమార్, నాయకులు అమర్నాథ్, డైమండ్ బాబా, అజ్మతుల్ల అంజాద్, అల్లబాకష్, అన్వర్, నబిరసూల్, కౌన్సిలర్ అయూబ్, బూత్ ఇంచార్జ్ జంషీద్ భాషా మరియు ఐటీడీపీ టౌన్ ప్రెసిడెంటు శ్రీనివాసులు నాయుడు, ఐటిడిపి ఐ టీడీపీ వార్డ్ ఇంచార్జ్ ఆసిఫ్, ఐటిడిపి నవీన్, ఐటిడిసాధిక్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## యువతకు ఉద్యోగం కల్పించే దిశగా ప్రభుత్వం ముందడుగు





- అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
- ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురము మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో శనివారం బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెగా డి.యస్.సి. (యస్.జి.టి , స్కూల్ అసిస్టెంట్) పరీక్షల కొరకు ఉచిత శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ , జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. డీఎస్సీ కోసం నిరుద్యోగ యువత యువకుల కోసం ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల హామీ అమలులో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెగా డీఎస్సీ పైన తొలి సంతకం పెట్టడం జరిగిందని తెలిపారు. యువతకు ఉద్యోగం కల్పించే దిశగా ప్రభుత్వం వెళుతున్నదని, అందులో భాగంగానే మెగా డీఎస్సీ నిర్వహించడం జరుగుతున్నదన్నారు. డీఎస్సీ కి సన్నద్ధమే అభ్యర్థులకు ప్రభుత్వం నుండి నిర్వహిస్తున్న శిక్షణా కాలంలో అభ్యర్థులకు రూ. 1500 రూపాయలు ఇవ్వడంతో పాటు పుస్తకాలకు 1000 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, కలెక్టర్ చొరవతో ఈ జిల్లాకు ప్రత్యేకంగా సత్య సాయి జిల్లాకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు ఎక్కువ ఉద్యోగం అవకాశం కల్పించే దిశగా పనిచేస్తున్నారన్నారు. ఇక్కడ శిక్షణ పొందే 220 మంది కూడా ఉద్యోగులుగా చూడాలని కోరుకుంటున్నారని తెలిపారు. తెలిసిన వారు పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ డ్రాప్ అవుట్ అయినవారు ఉంటే డిసెంబర్ 22వ తేదీన అంబిక ఫౌండేషన్ తరపున టెక్నికల్ కు సంబంధించిన ట్రైనింగ్ ను నిర్వహించడం జరుగుతుందని, అమర్ రాజా బ్యాటరీస్ చిత్తూరు, తిరుపతిలో వారికి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, వారికి రూ. 13,500 జీతం భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తారని, శిక్షణ కాలం పూర్తి అయిన తర్వాత 22,000 జీతం వస్తుందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐఏఎస్. మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆంధ్రప్రదేశ్ బి.సి.స్టడీ సర్కిల్, అనంతపురము తరఫున మెగా డి.యస్.సి., యస్.జి.టి. మరియు స్కూల్ అసిస్టెంట్ ఉచిత శిక్షణ కార్యక్రమం బీసీ స్టడీ సర్కిల్ లో 16-11-2024 న ప్రారంభించడం జరిగిందని, ఈ శిక్షణా కాలము రెండు నెలలు పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణకు మొత్తం 200 మందికి అనుమతి ఇవ్వడం జరిగిందని, వీరితో పాటు ఈ డబ్ల్యూ ఎస్ కోటా కలిగిన వారికి కూడా అధనంగా 20 మందికి శిక్షణకు అనుమతి ఇవ్వడం జరిగిందని మొత్తం 220 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బీ.సీలకు 66 శాతం, యస్.సీలకు 20 శాతం, యస్.టిలకు 14 శాతం, ఈ డబ్ల్యూ ఎస్ కు 10 శాతం కేటాయించబడినదన్నారు. ఈ శిక్షణా కాలంలో 75 శాతం హాజరు ఉన్నవారికీ మాత్రమే విద్యార్థికి ఉపకార వేతనం నెలకు 1500 రూపాయలు చొప్పున చెల్లించబడుతుందన్నారు. అలాగే బుక్ గ్రాంట్ 1000 రూపాయలు ఇవ్వబడుతుందని, ప్రతిరోజు 5 సెషన్ లు శిక్షణ తరగతులు నిర్వహించబడుతాయని, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే శిక్షణ తరగతులు నిర్వహించబడుతాయని, 90 నిమిషాలకు 600 రుపాయలు చొప్పున ఉపాధ్యాయులకు అందజేయబడుతుందన్నారు. డి.యస్.సి. యస్.జి.టి. మరియు స్కూల్ అసిస్టెంట్ శిక్షణకు ఉపయోగపడే స్టడీ మెటీరియల్ లైబ్రరీలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లా నుండి 269 విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, టెట్ మెరిట్ ఆధారంగా కులాలవారీగా ఎంపిక చేయడం జరిగిందని, సెకండరీ గ్రేడ్ కు 150 మందిని స్కూల్ అసిస్టెంట్ కు 50 మందిని నిబంధనల ప్రకారం ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో బీసీ జనాభా ఎక్కువ ఉండటం వలన ఈ స్టడీ సెంటర్లో ఎక్కువ సీట్ల కొరకు నివేదికలను పంపిన వెంటనే వారు ఆమోదించారని, పెనుగొండ, సత్యసాయి జిల్లా అదనపు బ్యాచ్, సెంటర్లను ఏర్పాటు చేయడానికి మంత్రి చొరవ తీసుకున్నారని చెప్పారు. శిక్షణా తరగతులలో పాల్గొనే యువతకు ఐదు సెషన్ లు శిక్షణ తరగతులు నిర్వహిస్తారని, మీరంతా కూడా ఒక తపస్సు లాగా ఏ రోజు ఏ క్లాసును మిస్ కాకుండా చదవాలని, అలా కాకుండా చివరి వారంలో చదివితే సరిపోతుందిలే అని అలసత్యం ప్రదర్శించకుండా చదవాలని తెలియజేశారు. ఈ పోస్టులకు వేలల్లో కాదు లక్షల్లో పోటీ ఉందని, అందులో మీకు ఉద్యోగం సాధించాలంటే కష్టపడి చదవాలన్నారు. అనంతపురంలోని స్టడీ సర్కిల్లో నేను శిక్షణ కలెక్టరుగా ఉన్నప్పుడు చాలా సమయాన్ని కేటాయించడం జరుగుతుండేదని, అప్పుడు స్టడీ సర్కిల్ లోని పిల్లలను సిబ్బందితో మాట్లాడి కంప్యూటర్స్ కుర్చీలు టేబుళ్లు వేయించడం జరిగిందని గుర్తు చేశారు. బోధన సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని, శిక్షణ పొందుతున్న వారికి రోజుకి కనీసం ముగ్గురిని బాగా చదవలేని వారికి, రానివారికి కౌన్సిలింగ్ చేసే విధంగా చూడాలని కోర్స్ కోఆర్డినేటర్ ను ఆదేశించారు. మనం శిక్షణ ఇస్తున్న 220 మందిని చక్కని భవిష్యత్తును తీర్చిదిద్ది వారికి ఉద్యోగం అవకాశం వచ్చేలా చూడాలన్నారు. అనంతపురం జిల్లాలో అనంత ఆణిముత్యాలు కార్యక్రమము నిర్వహిస్తున్నామని, ఎవరికైనా చదువుకునేందుకు ఆర్థికంగా సహాయం కావాలంటే కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేని వారు సంబంధించిన వారి నివేదికలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపాలని కోర్స్ కోఆర్డినేటర్ ను కోరారు. దీనిలో ముఖ్యంగా మహిళలకు ప్రత్యేక ప్రయార్టీ ప్రకారం కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, జిల్లా అధికారులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులను పరిరక్షించడం అందరి బాధ్యత




తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో శనివారం సమత స్వచ్ఛంద సంస్థ అధికారులు బాలల హక్కుల వారోత్సవాలు సందర్భంగా బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ -2 కళ్యాణి మాట్లా డుతూ బాలల హక్కు లను బాలబాలికలు పొందాలంటే బాధ్యతగా మెలగాల్సి ఉంటుందని, బాధ్యత ఉన్నప్పుడు హక్కులు పొందటానికి అర్హులని పేర్కొన్నారు. బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ నాగరాజు మాట్లాడుతూ బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాల్య వివాహం జరిగే సూచనలు ఉంటే వెంటనే, పోలీసులకు గాని, ఉపాధ్యాయులకు గాని, సంబంధిత అధికారులకు కానీ తెలపాలని చెప్పారు. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలను తెలియజేశారు. సమత స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ బాలల హక్కుల గురించి, ఆ హక్కుల నేపథ్యం గురించి పూర్తిగా వివరించారు. బాలల హక్కులను కాపాడడంలో భాగంగా ప్రభుత్వాలు తీసు కొచ్చిన బాల్య వివాహ నిషేధ చట్టం, పోక్సో చట్టం, ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం గురించి వివరంగా తెలియ జేశారు. కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రిన్సిపల్ అమిదాబి మాట్లాడుతూ బా లలపై జరుగుతున్న సంఘటనలపై గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సమతా స్వచ్ఛంద సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాస నాయుడు, కమ్యూనిటీ మొబలైజర్ మౌనిక, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీలో ప్రథమ స్థానం..
# ముగ్గురు విద్యార్థినులకు గోల్డ్ మెడల్స్ బహుకరణ

**హిందూపురం మేజర్ న్యూస్:** శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ పైకి అత్యధిక ఉత్తీర్ణ సాధించిన ముగ్గురు విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని ఎన్ ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రెస్సెస్ డే కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో విద్య నభ్యసిస్తున్న టీ లత, ఉస్మా , తస్మియా భాను అనే విద్యార్థినిలు పరీక్ష ఫలితాల్లో ఎస్కే యూనివర్సిటీలో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రెస్సెస్ డే వేడుకల్లో హిందూపురం ఉర్దూ భాష అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఏ సి టి ఓ గిరిధర్, సీనియర్ లెక్చలర్ డాక్టర్ శ్రీధర్, ఉర్దూ భాషా అభివృద్ధి సంఘం ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీక్ లు ముగ్గురు విద్యార్థిని లకు గోల్డ్ మెడల్స్ బహుకరించి అభినందించారు, మంచి క్రమశిక్షణతో పరీక్ష ఫలితాల్లో ఎస్కే యూనివర్సిటీ టాపర్ గా నిలవడం హర్షించదగ్గ విషయమని



పలువురు పేర్కొన్నారు, భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని గోల్డ్ మెడల్స్ దాతలు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి, డాక్టర్ శ్రీ లక్ష్మి, డి.ఎస్.పి కెవి మహేష్ , వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు, లెక్చలర్స్ రంగనాయకులు భోజప్పా, నుస్రత్, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# పేరుకు మాత్రమే ఎస్సీ రిజర్వేషన్..
# పెత్తనం అంతా అగ్రవర్ణ కులాల వారిదే : ఎర్రిస్వామి ఆవేదన

**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా మాదిగల ఆత్మీయత సదస్సు ఎంఆర్పీయస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఆత్మీయత సదస్సులో మాదిగల పడుతున్న పలు సమస్యలను మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకెళ్ళినట్లు శింగనమల నియోజకవర్గ నాయకులు మొండిపోగుల ఎర్రిస్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎర్రిస్వామి మాట్లాడుతూ అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలో మాదిగలను అగ్రకులాల వారు అణిచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేరుకే మాత్రమే శింగనమల నియోజకవర్గం ఎస్సీ రిజర్వేషన్ అని కానీ ఈనియోజక వర్గంలో పెత్తనం అంతా అగ్రవర్ణ కులాల వారిదేనని ఎర్రిస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. మాదిగల మనోభావాలను దెబ్బతీసేలా అగ్రకులాల వారు వ్యవహరిస్తున్నారని తెలియజేశారు. శింగనమల నియోజకవర్గంలో 80 వేలకు పైగా మాదిగ జాతికి చెందిన వారు వున్నారని తెలిపారు. మాదిగ జాతులు ఎక్కువ ఉన్నప్పటికీ మాదిగల



పై అగ్రవర్ణ కులాల వారు పెత్తనం చెలాయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీటీపైన దృష్టి సారించి మాదిగలకు సరైన స్థానాన్ని కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. స్పందించిన మందకృష్ణ రాష్ట్ర ఎస్సీ కమిషన్ తో మాట్లాడి తగు చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామినిచ్చినట్లు ఎర్రిస్వామి తెలియజేశారు.

# అనంతపురం ప్రాంతంలో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయండి

- కాంటినెంటల్ కాఫీ సంస్థకి ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి
- దుగ్గిరాలలో కాంటినెంటల్ కాఫీ పరిశ్రమను సందర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- కాంటినెంటల్ పరిశ్రమ యాజమాన్యంతో ప్రత్యేకంగా భేటి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ప్రాంతంలో చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కాంటినెంటల్ సంస్థకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని దుగ్గిరాలలోని కాంటినెంటల్ కాఫీ పరిశ్రమను శనివారం ఆయన పరిశీలించారు. కాంటినెంటల్ కాఫీ పరిశ్రమ యాజమాన్యం ఆహ్వానం మేరకు ఆయన వెళ్లారు. పరిశ్రమకు సంబంధించిన పలు అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంస్థ డైరెక్టర్ మోహన్ తో కలసి అల్పాహార విందులో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి కాంటినెంటల్ అధినేత రాజేంద్ర ప్రసాద్ దృష్టికి పలు అంశాలు తీసుకెళ్లారు. ఎక్కువ మందికి ఉపాధి కల్పించే విధంగా ఏవైనా చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని.. ఇందుకు అనంతపురం ప్రాంతం అనుకూలంగా ఉంటుందన్నారు. తమ సహకారం కూడా పూర్తి స్థాయిలో ఉంటుందన్నారు.



దీనికి వారు కూడా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ.. కాంటినెంటల్ కాఫీ సంస్థ చిన్నగా ప్రారంభమై.. ఇవాళ రాష్ట్రంలో ఒక బ్రాండ్ గా మారిందన్నారు. వారు మరింత ఉన్నత శిఖరాలకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఇలాంటి సంస్థలు అనంతపురంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు వస్తే.. తమ వంతుగా సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటిని కాంటినెంటల్ సంస్థ యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

# జనసేన నాయకుడిని పరామర్శించిన అహుడా చైర్మన్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి ని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసి వరుణ్ పరామర్శించారు. తిరుపతి బర్డ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న అనంతరం అనంతపురంలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న అహుడా చైర్మన్ టీసీ వరుణ్ శనివారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకొని జనసేన క్రియాశీలక కార్యక్రమాల్లో కాయగూరల లక్ష్మీపతి పాల్గొనాలని వరుణ్ ఆకాంక్షించారు. అహుడా చైర్మన్ గా వరుణ్ నియమితులైన సందర్భంగా కాయగూరల లక్ష్మీపతి హర్షం వ్యక్తం చేస్తూ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనసేన



నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, నాయకులు అవకు విజయకుమార్ పాల్గొన్నారు.



# సకాలంలో అపార్ నమోదు పూర్తి చేయాలి... ఎంపీడీవో

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల వివరాలు నవీకరణ, నమోదు కోసం చేపట్టిన అపార్ నమోదు కార్యక్రమాన్ని ప్రభుత్వ నిర్దేశిత సమయంలో గా పూర్తి చేయాలని శనివారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎంపీడీవో విజయభాస్కర్ కోరారు. ఆధార్ నమోదు పై ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఎం ఆర్ సి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆధార్, పాఠశాల రికార్డులలో నమోదైన విద్యార్థుల వివరాలలో వ్యత్యాసం ఉన్న వాటిని సరిదిద్దడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, విద్యార్థి వివరాలలో ఉన్న వ్యత్యాసాలు తొల గించి ఒకే సమాచారాన్ని విద్యార్థి అపార్ ఐడీలో నమోదు చేయడం వలన విద్యార్థికి భవిష్య త్తులో ఎటువంటి ఇబ్బందులు తల ఎత్తవన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఎంఈఓ, ఎమ్మార్సీ సిబ్బంది సమన్వయ పరచుకొని సకాలంలో నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణప్ప, ఎం ఆర్ సి సిబ్బంది, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ విజయోత్సవ ర్యాలీకి తరలిన దళిత నాయకులు

తనకల్లు, మేజర్ న్యూస్ : అనంతపురంలో మందకృష్ణ మాదిగ విజయోత్సవ ర్యాలీకి శనివారం మండ లంలోని దళిత నాయ కులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి మాదిగల ఆత్మ గౌరవాన్ని వ్యాపింప చేశాడు. మాదిగ కులం అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవ లను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తోపు పారేసు, డిఎస్ఎస్ అధ్యక్షుడు చిన్నప్ప, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గంగరాజు, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, ఎమ్మార్పీఎస్, సీని యర్ నాయకులు, శంకర, చంద్రప్ప రమణ, కుళ్లాయప్ప, నరసింహులు, దళిత నాయకులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభ



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి శాఖా గ్రంథాలయం నందు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభ ఏర్పాటు చేయడమైనది. గ్రంథాలయ ఉద్యమకారులైనటువంటి డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, గాడి చర్ల హరిసరోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, వావిలాల గోపాలకృష్ణయ్య మొదలగువారు గ్రంథాలయాల అభివృద్ధికి చేసిన సేవల ను కొనియాడడం. గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని ఈ విజ్ఞాన నిలయాలను ఉపయోగించుకుని విద్యార్థులు అభివృద్ధి చెందాలని ప్రసంగించారు. అజ్ఞానాన్ని తొలగించే ఒక జ్ఞానజ్యోతి గ్రంథాలయం అని కొనియాడారు. తదుపరి జన గణ మన జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగించడమైనది. విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంచడం జరిగినది. ఈ కార్యక్రమములో రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్. వీరా రెడ్డి, గ్రంథాలయ అధికారి బి. రవి కుమార్ నాయుడు ప్రభుత్వ గవర్నమెంటు హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు .

# భగత్‌సింగ్‌నగర్‌లో అధికారుల పర్యటన

తాడిపత్రి, మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలోని 30వ వార్డు భగత్ సింగ్ నగర్ లో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున వార్డు మొత్తం పర్యటించారు. ఈ సందర్భంగా నీటి నిల్వ ఉన్నచోట తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించడం జరిగినది. వార్డులోని దోమలపై, అశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం



జరిగినది. ఇంటి పరిసరాలలోని కాలువలలో చెత్త చెదారం వేయకుండా చూడాలని, అలాగే తొట్టెలను వారానికి రెండు సార్లైనా ఆరబెట్టాలని ప్రజలు వివరించారు. అలాగే వార్డులోని మహిళల హాస్టల్స్, అంగన్వాడి కేంద్రం సందర్శించి వారి యొక్క సమస్యలను తెలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌డిటి, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు

**బాలలు మన జాతీయ సంపద, కాపాడవలసిన బాధ్యత అందరిదీ1**




**శెట్టూరు, మేజర్ న్యూస్ :** శెట్టూరు మండల కేంద్రంలో స్థానిక జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాలలో ఆర్.డి.టి మరియు మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు మానవహారంగా ఏర్పడి బాలల పరిరక్షణ అందరి భాధ్యత అంటూ నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని వనజ అక్కమ్మ, కళ్యాణదుర్గం ఆర్.డి.టి రిజినల్ డైరెక్టర్ సుబ్బారావు,మండల విద్యాధికారి శ్రీధర్, మండల వైద్యాధికారి తరునసాయి, ఎస్ ఐ రాంభూపాల్ విచ్చేశారు. కంబదూరు ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని వనజ అక్కమ్మ మాట్లాడుతూ బాలలు మన జాతీయ సంపద వారిని కాపాడవలసిన భాద్యత ప్రతి ఒక్కరిది అలాగే బాలలు కుడా తమ హక్కులను మరియు భాధ్యతలను తెలుసుకొని నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్టుగా భవిషత్తులో ప్రతి ఒక్కరు అత్యన్నత స్థాయికి ఎదగాలని తెలుపుతూ రొళ్ళ మండలాన్ని బాల్య వివాహాలు లేని మండలముగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరుతూ అమ్మాయిలు అవకాశాలను అందిపుచ్చుకోవాలని అలాగే ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలుపుతూ తల్లిదండ్రులు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం మరియు ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలియజేశారు. కళ్యాణదుర్గం ఆర్.డి.టి రిజినల్ డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ ఆర్‌డిటి సంస్థ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రతి సంవత్సరం నవంబరు మాసంలో 14వ తేది నుండి 20వ తేది వరకు బాలల హక్కుల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేస్తూ ప్రభుత్వం బాలలకు కల్పించిన ప్రధానమైన హక్కులు 1. జీవించే హక్కు 2. అభివృద్ధి చెందే హక్కు 3. రక్షణ పొందే హక్కు 4.భాగస్వామ్యపు హక్కులు గురించి తెలియ జేస్తూ ప్రతి ఒక్కరు సమిష్టిగా బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. చివరిగా చిన్నారులకు నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపన్యాసం పోటిలలో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ లలిత, ప్రధానోపాధ్యాయులు ఫిరోజఖాన్, ఉపాధ్యయని ఉపాధ్యాయులు,ఆర్ డి టి మహిళా విభాగం టీం లీడర్ ఆదినారాయణ, ఏరియా టీం లీడర్ సుశీల, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ, వైద్య సిబ్బంది సరోజ, అంగనవాడి కార్యకర్తలు,చిన్నారుల తల్లిదండ్రులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.



## సీనియర్ పాత్రికేయులకు సన్మానం

**గుత్తి, మేజర్ న్యూస్ :** ప్రజలకు, ప్రభుత్వానికి వారదులుగా వార్త సేకరణలో ఏన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటు 36సంవత్సరాల నుంచి నిత్యం ప్రజ సేవలు అందిస్తున్న గుత్తికి చెందిన సీనియర్ పాత్రికేయులు తన్నీరు శ్రీనివాసులకు సన్మానించారు. జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా ఏపియూడబ్యూజే ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలో మైనారిటీ పంక్షన్ హాల్లో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఏపియూడబ్యూజే గుంతకల్లు నియోజకవర్గ అద్యక్షులు రఫీ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ఏపియూడబ్యూజే జిల్లా అద్యక్షులు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి అయూఫ్ టీడీపీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి, జనసేన నాయకులు మణికంఠ, తహశీల్దార్ రమాదేవి, సిఐ కృష్టారెడ్డి హజరైయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు తన్నీరు శ్రీనివాసులు, గోపి కృష్ణారావుతో పాటు మరోకరికి శాలవాలు కప్పి పూలమాలలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పాత్రికేయుల ఎదుర్కొంటున్నా సమస్కలు పలు విషయాలను గుర్తుచేశారు. అంతేకాకుండా పాత్రికేయులకు ఇంటిస్థలాలు కేటాయించాలని ఏపియూడబ్యూజే తరుపున విన్నపించారు. ఈ కార్యక్రమంలో శేషగిరి వెంకట్, ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, ఉపాద్యాక్షులు యల్లప్ప, అయూభ్, రఫీ, నాగరాజు, రంగా, ఓబులేసు, యస్ యం బాషా, ఖాజా, రామకృష్ణ, సునీల్, శేఖర్‌తో పాటు ఏపియూడబ్యూజే నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే గుంతకల్లు మండల నూతన కమిటీ ఎన్నిక




**గుంతకల్లు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( ఏపీయూడబ్ల్యూజే ) ప్రింట్ మీడియా జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవిన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు జగదీష్ జిల్లా కార్యదర్శి చౌడప్ప ఆధ్వర్యంలో ఈద్గా ఫంక్షన్ హాల్ లో జాతీయ పత్రిక దినోత్సవం ఘనంగా పురస్కరించుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఏపీయూడబ్ల్యూజే గుంతకల్లు నియోజకవర్గం కార్యదర్శి జిఎం మహమ్మద్ రఫీ అధ్యక్షతన వహించారు. అనంతరం ఏపీయూడబ్ల్యూజే గుంతకల్లు మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ప్రింట్ మీడియా అధ్యక్షుడిగా శేశగిరి స్వామి, మండల ప్రధాన కార్యదర్శిగా బోయ వెంకటరాముడు, కోశాదికారి రమేష్ రావు, గౌరవ అధ్యక్షులుగా హరిగోపాల్, ఉపాధ్యక్షులుగా శశిధర్, సహాయ కార్యదర్శిగా తలారి ఆనంద్, కార్యవర్గ సభ్యులుగా గోరేంట్ల నాగరాజు, అక్బర్ లను ఎన్నుకున్నారు. అనంతరం ఎలక్ట్రానిక్ మీడియా మండల అధ్యక్షుడిగా జి.శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శిగా శివారెడ్డి, కోశాధికారిగా చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులుగా ఏవీవి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా అలీ భాష, సిద్ధిక్, సహాయ కార్యదర్శులుగా మహమ్మద్ రఫీ లను ఎన్నుకున్నారు.

## ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం



**కూడేరు, మేజర్ న్యూస్ :** జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలను కూడేరు మండల పాత్రికేయులు నిరాడంబరంగా జరుపుకున్నారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు పోలీస్ శాఖ తరపున సీఐ శివరాముడు, రెవిన్యూ కార్యాలయం నుండి డీటీ సూర్యప్రతాప్ యాదవ్, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, ప్రజా ప్రతినిధులు ఎంపీపీ నారాయణ రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ చోళసముద్రం మురళి, నాయకులు జయప్రకాశ్ గౌడ్, భాస్కర్ గౌడ్, అరవకూరు ప్రసాద్, పుట్టా నరేష్, కూడేరు సర్పంచ్ మీనుగ లలితమ్మ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కటింగ్ అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మూలస్తంభంగా ఉన్న జర్నలిస్టులు నిజం, నిష్పాక్షికత, కచ్చితత్వం, జవాబుదారీతనం, న్యాయబద్ధత, నైతికత, ప్రజాస్వామ్య పరిరక్షణ వంటి మూల సూత్రాలకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. మారుతున్న ఆధునిక సాంకేతిక యుగంలో పత్రికాస్వేచ్ఛను కాపాడటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు ఎం ఎర్రిస్వామి మరియు విలేకరులు ముత్యాల్, సూరిబాబు, లతీఫ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## అసంక్రమిత వ్యాధుల వివరాలు పక్కాగా నమోదు చేయాలి

**సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఇంటింటి సర్వేలో భాగంగా అసంక్రమిత వ్యాధుల వివరాలను పక్కాగా నమోదు చేయాలని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ నాగ రంగయ్య, ఎస్. ఎండి షఫీ తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మోపిడిలో ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి, ఆశా ఆరోగ్య బృందం నిర్వహిస్తున్న ఎన్ సి డి సర్వే, స్కూల్ హెల్త్ కార్యక్రమాన్ని సిహెచ్ఓ నాగ రంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే బృందానికి అవసరమైన సలహాలు సూచనలు చేశారు. ఎన్ సి డి సర్వేను పకడ్బందీగా, వేగవంతంగా చేయాలని చెప్పారు. ముఖ్యంగా నోటి, రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్, మధుమేహం లాంటి వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటిని సందర్శించి 18ఏళ్లు పైబడిన వారందరికీ రక్తపోటు, మధుమేహం, హెచ్ బి, ఆర్ బి ఎస్ వంటి పరీక్షలు నిర్వహించి బాధితులను గుర్తిస్తే వారికి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా రాష్ట్రీయం బాల సురక్ష కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, ఏఎన్ఎం అనూష, ఎం ఎల్ హెచ్ పి ప్రియా హెబ్సిబా, అంగన్వాడీ కార్యకర్త రమాదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

**విజయనగరంలో జరిగే ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలకు తరలిరండి : ఏఐఎస్ఎఫ్ అనంత జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా పెండింగులో ఉన్న డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ తో పాటు విద్యార్థుల వసతి దీవెన, విద్యా దీవెన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంత రాయుడు తెలిపారు. శనివారం స్థానిక ఎస్సీ వసతి గృహం ఆవరణములో హలో విద్యార్థి చలో విజయనగరం గోడపత్రికలను ఏఐఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులతో కలిసి విడుదల చేశారు. నవంబర్ 27, 28,29,30 తేదీలలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో 49వ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. మహాసభల సందర్భంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజన పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బందిని భర్తీ చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి చందు, కోశాధికారి రాజు, ఉపాధ్యక్షులు లెనిన్, విద్యార్థి నాయకులు బెలుగుప్ప రాజేష్, కరుణాకర్, సాదిక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయం విడపనకల్లులో.. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవ ర్గంలోని శాఖా గ్రంథాల యం విడపనకల్లులో 57వ జాతీయ గ్రంథాల య వారోత్సవాలు గ్రంథాలయ అధికారి మీనుగ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల మూడవరోజు కార్యా చరణలో భాగంగా శనివారం గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖు లను స్మరించుకున్నారు. గ్రంథాలయ వారోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ ఉపాధ్యాయులు మల్లికార్జున, షా అలీ, శ్రీకంఠం తదితరులతో కలిసి గ్రంథాలయ అధికారి ఎం. శ్రీనివాసులు గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, ఐఎన్‌జి వెంకటరమణయ్య తదితరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులు నిత్యం గ్రంథాలయాలకు రావడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఇక్కడ అందుబాటులో ఉన్న మంచి పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంచుకోవాలని తెలిపారు. గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయమని, వారి కృషి, తోడ్పాటుతో ప్రస్తుతం అన్ని చోట్ల గ్రంథాలయాలు అందుబాటులో ఉన్నాయని వక్తలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో జర్నలిస్టులదే ముఖ్యపాత్ర

- నిజాలను నిర్భయంగా వెలికి తీసే జర్నలిస్టులకు కృతజ్ఞతలు..
- కత్తి కన్నా కలం మిన్న, ఆటవిక రాజ్యం లేకుండా పరిరక్షణ జర్నలిస్టులేదే
- జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు శుభాకాంక్షలు..

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** సమాజంలో అన్ని రంగాల్లో కన్నా జర్నలిస్టు రంగం చాలా గొప్పదని, కళ్యాణదుర్గం టిడిపి సీనియర్ నాయకుడు, అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు, జి, కుబేర్ యాదవ్ అన్నారు. శుక్రవారం జాతీయ పత్రిక దినోత్సవం పురస్కరించుకొని, నియోజకవర్గంలోని జర్నలిస్టు సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. సమాజ శ్రేయస్సు పరిరక్షణ కోసం నాలుగు స్తంభాలు చాలా అవసరమన్నారు. ఒకటి న్యాయవ్యవస్థ, రెండు పోలీసు వ్యవస్థ, మూడు శాసనసభ వ్యవస్థ, నాలుగు మీడియా వ్యవస్థ ఫోర్త్ ఎస్టేట్లను మన రాజ్యాంగం ఏర్పాటు చేసిందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం 1956లో భారత్లో తొలి ప్రెస్ కమిషనర్ సిఫారసు మేరకు 1966లో సుమారు 16వ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేశారు అన్నారు. అప్పటినుంచి ఇప్పటిదాకా ప్రతి ఏటా నవంబర్ 16న జాతీయ పత్రిక దినోత్సవం నిర్వహిస్తున్నామని గుర్తు చేశారు. దేశ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నది జర్నలిజం అన్నారు. ప్రజా సమస్యల పైన అదరకుండా బెదరకుండా నిర్భయంగా బయటి ప్రపంచానికి వాస్తవాలను బయటపెడుతూ ప్రజలను చైతన్యవంతులు పరచడంలో జర్నలిస్టులనైజం కావాలి అన్నారు. సమాజంలో చోటుచేసుకునే అక్రమాలు, అవినీతిని వెలికి తీసేది జర్నలిస్టుల పాత్ర



ఎనలేనిది అని అన్నారు. తద్వారా సమాజంలో అటవీ రాజ్యంకు తావు లేకుండా మెరుగైన సమాజం కోసం అనునిత్యం మీడియా జర్నలిస్టులు చేస్తున్న కృషి చాలా అపారమెన కృషి అన్నారు. ఈ క్రమంలోనే వీరికి ఎలాంటి వేతనాలు ఇవ్వకపోగా, స్వచ్ఛందంగా సమాజ సేవకే పునరంకితం అయ్యేలా పనిచేయడం చాలా గర్వించదగ్గ విషయం అన్నారు. జర్నలిస్టులు లేకపోతే సమాజంలో ఆటవిక రాజ్యం కొనసాగేదన్నారు. జర్నలిస్టులో వృత్తి నేడు కత్తి మీద సామ లాంటిదిగా మారిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా సమాజ శ్రేయస్సు పాటుపడే నిక్కచ్చిగా ,నిజాయితీగా, నిబద్ధత ,తో నిరంతరం పరితపించి పనిచేస్తున్న జర్నలిస్టులకు, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎం, బద్దె నాయక్, ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ఎన్, విజయ్ భాస్కర్, సమాజ సేవకుడు, టి, జయన్న ప్రత్యేక శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలియజేశారు.



# 8 చెత్త వాహనాలు స్క్రాప్ వేలంపాట

**- రూ.3,80,000 మున్సిపాలిటీకి ఆదాయం**

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం స్క్రాప్ వాహనాల వేలంపాట నిర్వహించారు.ఈ వేలం పాట లో పాడైపోయిన 8 చెత్త వాహనాలు స్క్రాప్ కింద వేలంపాట నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. వాహనాల ఈ వేలం పాట 3,80,000 రూపాయలకు చంద్ర,రంగన్న పాడినట్లు తెలిపారు.దీంతో మునిసిపాలిటీకి ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

# అనుమతిఉన్న వైద్యులే సేవలందించండి

**- డీఎం,హెచ్ఓ డాక్టర్ ఈబీ దేవి**



పామిడి, మేజర్ న్యూస్ : ప్రైవేట్ ఆసుపత్రులలో అనుమతి ఉన్న వైద్యుల చేతనే వైద్య సేవలందించాలని డీఎంఅండెచ డాక్టర్ ఈబీ దేవి పేర్కొన్నారు. పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో గల ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శనివారం ఆమె విచారణ చేపట్టారు. ఇటీవల ఓ యువకునికి అందించిన వైద్య సేవలతో అస్వస్థతకు గురై కాలు పుండ్లు కావడంపై బాధితులు చేసిన ఫిర్యాదుపై ఆమె విచారణ చేపట్టారు. అనుమతి లేకుండా ఇతర డాక్టర్ వైద్య సేవలందించడంపై ఆమె మండిపడ్డారు. అతనిపై శాఖపరంగా చట్టప రమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పూర్తిస్థాయిలో విచారించి న్యాయం చేస్తామని బాధితుని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల పల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు..

తాడిపత్రి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తాడిపత్రి మండల పరిధిలోని చుక్కలూరు గ్రామంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ఇంచార్జ్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తల కు అండగా100 రూపాయల సభ్యత్వంతో రూ.5 లక్షల మేర బీమా సౌకర్యం కల్పించేలా టీడీపీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది అన్నారు.100 లతో రూ.5 లక్షల ప్రమాద బీమా టీడీపీ సభ్యత్వం నమోదులో రూ.లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించనున్నారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి.. గతంలో రూ.2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమా సదుపాయాన్ని రూ.5 లక్షలకు పెంచారు. అలాగే టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణించిన రోజే అంత్యక్రియలకు రూ.10 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. దీంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుంది



అని తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగను కలిసిన కౌన్సిలర్ మల్లికార్జున



తాడిపత్రి మేజర్ న్యూస్: అనంతపురం పట్టణంలో ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మీయ సభకు విచ్చేసిన మందకృష్ణ మాదిగను శనివారం తాడిపత్రి పట్టణ 30 వ వార్డు టిడిపి కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. సభ అనంతరం మాదిగల అభివృద్ధిపై పలు అంశాలు చర్చించినట్లు తెలిపారు.

# విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని నాగిరెడ్డి కాలనీ ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులకు శనివారం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఎద్దులపల్లి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ వీ సుధాకర్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలను వైద్యసిబ్బంది చేపట్టారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య, జాతీయ ఆరోగ్య మిషన్లో భాగంగా పిల్లలందరికీ పుట్టినప్పటి నుంచి 18 సంవత్సరాల వయస్సు గల వారిలో ఉన్న వ్యాధులు, వైకల్యాలను పూర్తిగా నిర్మూలించేం దుకు ఈ స్క్రీనింగ్ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయన్నారు. తొలదశలోనే వ్యాధులను గుర్తించి వైద్య సేవలందించేందుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగాం ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి, డీఈఐసీ మేనేజర్ రజిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన ఎంతో అవసరం



పామిడి, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని ఆరవ అదనపు జిల్లా జడ్జీ, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీహరి పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సుకు ఆయనతో పాటు సీనియర్ సివిల్ జడ్జీ కాశీవిశ్వనాథ ఆచారి, మహిళా కమిషన్ సభ్యురాలు రోఖియాభేగం, ఎంపీడీఓ తేజోత్స్న, సీడీపీఓ ఢిల్లేశ్వరి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కులుపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అలాగే సామాజిక బాధ్యతగా మెలగాలన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్క మహిళా మహిళా చట్టాలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీ సెస్ రీసోర్స్ పర్సన్స్ గంగాధర్ కుమార్, సూర్యనారాయణ పాల్గొన్నారు.

# నాయనవారిపల్లి గ్రామంలో మహిళ ఆత్మహత్య

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం నాయనవారిపల్లి గ్రామంలో పురుగుల మందు సేవించి జయలక్ష్మి(42) అనే మహిళ మృతి చెందినట్లు ఎస్సై శరత్ చంద్ర తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామస్థులు,బంధువులు, ఎస్సై అందించిన వివరాల మేరకు నాయనవారిపల్లి గ్రామానికి చెందిన సాకే పుల్లయ్య, సాకే జయలక్ష్మి దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.వ్యవసాయం కోసం అప్పులు చేశారని, బోరులో నీరు సరిగా రాకపోవడంతో బోర్లు వేయడానికి అప్పులు చేసి వాటిని తీర్చలేక



మనస్తాపానికి గురై జయలక్ష్మి ఇంటిలో ఎవరు లేని సమయంలో క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలియజేశారు. అపస్మారక స్థితిలో వున్న ఆమెను కుటుంబ సభ్యులు బంధువులు 108 అంబులెన్స్లో అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారని తెలిపారు. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారని తెలిపారు. సీఆర్ నెంబర్ 172/2024,యూ/ఎస్ 194 బిఎన్ యస్ యస్ కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు : ఈవో



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రం నందు సీజనల్గా అంటూ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ అధికారి ప్రసాద్ తెలిపారు. స్థానిక రోడ్డు బస్టాండ్ ఏరియా నందు మురికి కాలువలను శుభ్రపరచి అంటూ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ సిబ్బంది పనులు ప్రారంభించారు. కనేకల్ మండల కేంద్రం నందు ఎలాంటి పారుశుద్ధ్యము రోడ్డుపై లేకుండా ఎప్పటికప్పుడు తరలించే విధంగా ట్రాక్టర్లు, వ్యానులు అందుబాటులో తెచ్చామన్నారు.

# స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకై పార్లమెంట్లో గళం



రాయదుర్గం, మేజర్ న్యూస్ : అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణను సాధన కమిటీ అధ్యక్షులు బిఎం నాదే ఆలీ ( నాదల్ ) శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని అత్యంత వెనుకబడిన కరువు ప్రాంతం రాయదుర్గం నియోజకవర్గమని, ఇక్కడ భారీ విద్యుత్ గాలి మరలు, భారీ పరిశ్రమలు స్థాపించడానికి, రిజర్వాయర్లు, గనులు అందుబాటులో ఉన్నవి కనుక, ప్రస్తుతము మా స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ డి హీరహాల్ మండలంలోని స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకై ప్రయత్నిస్తున్నామన్నారు. జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మా వంతు అన్ని రకములుగా నాయకులను గెలిపించుటకు కృషి చేశామన్నారు. మన కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడుల వరద ఇస్తుంది అన్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు కృషితో గ్రీన్ ఎనర్జీ, సోలార్, విండ్ పవర్, కార్ల తయారీ పరిశ్రమ, పాన్ స్టీల్ వంటి పెట్టుబడులతో రాష్ట్రం భారీ అభివృద్ధి జరుగుతోందని తమ రాయదుర్గం నియోజకవర్గంకు ఇటువంటి భారీ పారిశ్రమలు ఏర్పాటు చేసి వేలాది మందికి యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించాలని, నియోజకవర్గాన్ని మెకానిజం అభివృద్ధి చెందించాలని, రైల్వే, బెంగుళూరు జాతీయ రహదారి ఉన్నది, ఉనతకల్లు రిజర్వాయర్ ద్వారా, ఓబులాపురం గనులతో భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయునకు పార్లమెంట్లో ప్రస్తావన చెయ్యాలని నాదల్ తెలపగా పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంట్లో ప్రస్తావిస్తామని, కేంద్ర మంత్రులతో నారా లోకేష్‌తో చర్చిస్తామని ఎంపీ నాదల్‌కి హామీ ఇంచ్చారు.